ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
21.8.2025 గురువారం Thursday
సంపుటి (volume): 1 సంచిక (Issue): 72
పేజీలు : 21 Pages : 21
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944
7897222788 - 7897222789



# తెగి'పోతున్న' పేగుబంధం!

## కన్నవారు కసిరించుకోవడంతో 'కుమిలి' పోతున్నారు

మనస్తాపంతో ఇళ్లు 'వదిలి' పోతున్నారు..

కానరాని లోకాలకు 'కదిలి' పోతున్నారు'

నేడు 'జాతీయ వృద్ధుల దినోత్సవం'



# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో సీఎం



**హైదరాబాద్ :** రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి

మిగతా 2 లో

## రాజీవ్‌కు సీఎం తదితరుల నివాళి





# లోక్ సభలో సంచలన బిల్లు

## ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా బిల్లు



- ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన
- బిల్లుల కాపీలను చింపి అమిత్‌షా పైకి విసిరేసిన విపక్ష సభ్యులు
- అభ్యంతరాలుంటే జేపీసీకి తెలియజేయాలన్న హోం మంత్రి
- విపక్షాల నిరసనల నడుమ మూడు బిల్లులను సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా

4

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను విపక్ష సభ్యులు చింపి అమిత్ షాపైకి విసిరారు.

# అగ్ని-5 బాలిస్టిక్ మిస్సైల్ విజయవంతం

## అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ప్రయోగం



5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సత్తా

కచ్చితత్వంతో లక్ష్యాన్ని తాకినట్లు తెలిపిన అధికారులు

రక్షణ రంగంలో భారత్ మరో కీలక ముందడుగు

వివరాలు 4వ పేజీలో



# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
మంత్రి పొంగులేటి వెల్లడి

2



ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా
# రాధాకృష్ణన్ నామినేషన్

4

మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ హాజరు

## రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా
భారతి ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ



2

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

2

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఆగష్టు20 :** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

## బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా

## భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ

**హైదరాబాద్,ఆగష్టు20 :** రామంతపూర్ గోఖలే నగర్ మృతుల కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని వ్యాఖ్యానించింది. ఎయిర్టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్-టె-ల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటు-న్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీ-సులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీ-జీఎస్పీడీసీఎల్ తరపు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీ-జీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఆగష్టు20 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

# బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

**హైదరాబాద్,ఆగష్టు20 :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.





# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె-బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# రాజీవ్‌కు సీఎం తదితరుల నివాళి

**హైదరాబాద్ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

## 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

## ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,ఆగస్ట్20 :** రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.



# మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

**హైదరాబాద్ :** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు-చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణ, గోదావరి ప్రాజక్టులకు జలకళ

## సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తివేత

## భద్రాచలం వద్ద ఒకటో నంబర్ హెచ్చరిక

**హైదరాబాద్,ఆగష్టు20 :** భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలక జలకళ వచ్చింది. దాదాపుగా అన్ని జలాశయాలు నిండుకుండలా మారాయి. కృష్ణా, గోదావరిలకు వకదపోటు వస్తోంది శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు వరద పోటెత్తుతోంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు 26 గేట్లను 10 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం కూడా ఇదే మొదటిసారి. గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరుగుతోంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 294.8580 టీఎంసీలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు- తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఉదయం 8 గంటలకు గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద పెరగడంతో భద్రాచలం కల్యాణకట్ట వరకు నీరు వచ్చి చేరింది. నీటిలోకి ఎవరూ వెళ్లకుండా గజ ఈతగాళ్లు, లాంచీలను ఏర్పాటు- చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద వరద ప్రవాహం కొనసాగుతోంది. భారీ వర్షాలతోపాటు- ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో కాళేశ్వరం పుష్కర ఘాట్ల వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో కాళేశ్వరం వద్ద నీటిమట్టం 12.41 మీటర్లకు చేరుకుంది. మరోవైపు పుష్కర ఘాట్ మెట్ల వద్ద ఏర్పాటు- చేసిన జ్ఞానదీపాలు.. కొంతవరకు నీటిలో మునిగి బాహుబలి సినిమాలోని దృశ్యాన్ని తలపిస్తున్నాయి. త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు



నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 21 ఆగస్టు 2025 కరీంనగర్


# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**
**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**
**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**
**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**
**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్:** పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మ-రోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం

**ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు**
**కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు**
**మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము**
**అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్**

**హైదరాబాద్,ఆగష్టు20 :** ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు.

బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేడు.మాకు ఢిల్లీలో ఆజ్ఞాపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయ-ంమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

# యూరియా కొరత తీర్చండి

**లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగష్టు20 :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

# తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

**హైదరాబాద్,ఆగష్టు 20 :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ. 2లక్షల నుంచి రూ. 3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎ-కై-÷-సజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20 :** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

# గిరిజన తండాల్లో రోడ్లు, మౌళిక వసతులకు పెద్దపీట

**గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు**
**ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్దికి ప్రత్యేక దృష్టి**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగష్టు20 :** రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై-రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ-, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు-చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

**రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష**

**హైదరాబాద్,ఆగష్టు20 :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ ని÷-వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు-తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ లోపు క్లెయిమ్స్, అబ్జెక్షన్ల డిస్పోజల్ ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా పబ్లికేషన్ ఉంటు-ందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రివిజన్‌లో సహకరించాలని ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, తెలుగుదేశం, ఎంఐఎం, బహుజన సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ, సీపీఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు**
**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**హైదరాబాద్,ఆగష్టు20 :** త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ-అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్దేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘిస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశర చేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
4 కరీంనగర్ గురువారం 21 ఆగస్టు 2025

# లోక్ సభలో సంచలన బిల్లు



న్యూఢిల్లీ: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను విపక్ష సభ్యులు చింపి అమిత్ షాపైకి విసిరారు. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. నేరం చేస్తే ప్రధాని, సీఎంలు, మంత్రులకు సైతం ఉద్వాసన పలికేలా కేంద్రం ఈ మూడు కీలక బిల్లులను తీసుకువచ్చింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణ బిల్లు, 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులుగా వాటిని పేర్కొన్నారు. ఈ సమయంలో అధికార విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల ఎంపీలు బిల్లు కాపీలు చింపి సభలో విసిరారు. వెల్ దగ్గరికి వెళ్లి చింపిన బిల్లు ప్రతులను టీఎంసీ ఎంపీలు విసిరారు. హోం మంత్రి అమిత్‌షా స్థానం వైపు కూడా విసిరారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని స్పష్టంచేశారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదని హితవు పలికారు. ప్రతిపాదిత బిల్లులను అమిత్ షా, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేశారు. ఈ బిల్లులపై విపక్ష సభ్యులకు అభ్యంతరాలుంటే జేపీసీకి వెల్లడించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నిరసనలు తెలిపాయి. ఈ గందరగోళం మధ్యలోనే అమిత్ షా మూడు బిల్లుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో విపక్షాలు వెల్‌లోకి దూసుకురాగా, సభ వాయిదా పడింది. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలు చేశారు.

ఇక ఈ బిల్లులు ప్రకారం, ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు 31వ రోజున తమ పదవిని కోల్పోతారు. ఒకవేళ ఎవరైనా మంత్రి పదవిలో ఉండి అరెస్టైతే వారిని తొలగించేందుకు 30 రోజుల్లోపు రాష్ట్రపతికి ప్రధాని సిఫారసు చేయకపోయినా 31వ రోజు సదరు మంత్రి పదవిని కోల్పోతారు. ఒక వేళ ప్రధాని 30 రోజుల పాటు అరెస్టైతే ఆయన 30 రోజుల్లోపు రాజీనామా చేయకున్నా 31వ రోజున పదవి కోల్పోతారు.

## అగ్ని-5 బాలిస్టిక్ మిస్సైల్ విజయవంతం



**ఒడిశా :** భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అణ్వస్త్ర సామర్థ్యం గల అగ్ని-5 బాలిస్టిక్ క్షిపణిని బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి సాయంత్రం 7:30 గంటల సమయంలో ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ క్షిపణి నిర్దేశిత లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించి తన సత్తాను చాటింది. సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల సామర్థ్యం అగ్ని-5 సొంతం. ఈ ప్రయోగ సమయంలో క్షిపణి పనితీరు, వేగం, ట్రాకింగ్ వ్యవస్థలు వంటి అన్ని సాంకేతిక అంశాలను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అనుకున్న విధంగానే క్షిపణి అన్ని ప్రమాణాలను విజయవంతంగా అందుకుందని అధికారులు ధ్రువీకరించారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పరీక్ష సజావుగా సాగింది. భారత రక్షణ వ్యవస్థలో అగ్ని-5 క్షిపణి అత్యంత కీలకమైనదిగా పరిగణిస్తారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అయిన ఇది, అణ్వాయుధాలను మోసుకెళ్లే సామర్థ్యంతో దేశ రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ఈ విజయవంతమైన పరీక్షతో రక్షణ సాంకేతికతలో స్వావలంబన దిశగా భారత్ మరో బలమైన అడుగు వేసినట్లయిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తాజా విజయంపై డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల బృందాన్ని పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్‌నామినేషన్

**ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**



**న్యూఢిల్లీ :** ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## ఢిల్లీసిఎంపై అనూహ్య దాడి

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**

**న్యూఢిల్లీ :** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు.



మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## లోక్‌సభలో కిలక బిల్లులు

**స్వాగతించిన కాంగ్రెస్ ఎంపి థరూర్**




**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతించారు. మంచి బిల్లు అంటూ కితాబిచ్చారు. లోక్‌సభలో మోదీ సర్కారు కొత్తగా మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు- కస్టడీలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా, ముఖ్యమంత్రులనైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఈ బిల్లుని విపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ బిల్లును క్రూరమైందిగా అభివర్ణించారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ప్రియాంక వ్యతిరేకిస్తే, అదే పార్టీకి చెందిన శశిథరూర్ మాత్రం ఇది మంచి బిల్లు అంటూ స్వాగతించారు. అంతేకాదు, ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన అంశం అన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపే అంశం మీద కూడా శశిథరూర్ పాజిటివ్‌గా స్పందించారు. అది ఎంతో మంచి విషయమని.. మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు- తెలిపారు.

## ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

**అవసరమైతే నియంత్రణ విధించండి**

**అమిత్‌షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి**

**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భంగా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ- ఏర్పాటు-కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు-పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
21 ఆగస్టు 2025
కరీంనగర్


# చిన్న పిల్లలకూ నిద్ర ఉండట్లేదు..

## మంచిగా పడుకోవాలంటే పేరెంట్స్ ఈ టిప్స్ పాటించాలి!



ఒత్తిడి.. పెద్దల్నే కాదు, పిల్లల్నీ చిత్తు చేస్తున్నది. విద్యాపరమైన టార్గెట్లలో బాల్యం బందీ అవుతున్నది. ఇక డిజిటల్ గ్యాడ్జెట్ల వాడకం.. పిల్లల నిద్రా నాణ్యతను దెబ్బతీస్తున్నది. వాటిల్లోంచి వచ్చే బ్లూలైట్ వల్ల.. నిద్రను నియంత్రించే మెలటోనిన్ సహజ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతున్నది. మొత్తంగా.. నేటితరం చిన్నారులకు కంటినిండా నిద్ర కరవైపోతున్నది. జీవనశైలిలో మార్పుల వల్ల ఈ సమస్య నుంచి బయట పడే అవకాశం ఉన్నది.

కొంతమంది పిల్లలు.. ఇలా పడుకోగానే అలా నిద్రలోకి జారుకుంటారు. కొందరికి అస్సలు నిద్రపట్టదు. అలాంటి వారిని నిద్రపుచ్చడానికి తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. జీవనశైలిలో వచ్చిన మార్పులే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, చిన్నారుల ఎదుగుదలలో ఆహారం తర్వాత నిద్రే కీలకమైంది. మెదడు వికాసానికీ నిద్ర దోహదం చేస్తుంది. కాబట్టి, పిల్లలకు కంటినిండా నిద్ర ఎంతో అవసరం. ఇందుకోసం పిల్లలకు ప్రత్యేక దినచర్యను అలవాటు చేయాలని చెబుతున్నారు నిపుణులు. కథల పుస్తకాలు చదవడం, చిన్నచిన్న వ్యాయామాలు, మృదువైన సంగీతం వినడం వంటివి పిల్లల మనసును ప్రశాంతపరుస్తాయి.

ఇక స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, పడుకునే ముందు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పక్కన పెట్టేయడం.. నిద్ర నాణ్యత నం మెరుగుపరుస్తాయి. వారాంతాల్లోనూ ఒకే సమయానికి నిద్రలేచే అలవాటు.. నిద్ర చక్రాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక పిల్లల్లో నిద్రను ప్రోత్సహించడానికి.. బెడ్‌రూమ్ చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోవాలి. మంచం సౌకర్యవంతంగా ఉండాలి. మనసుకు ప్రశాంతత చేకూర్చే పుస్తకాలు కూడా మంచి నిద్రకు ఆహ్వానం పలుకుతాయి. రాత్రి పడుకునే ముందు శరీరాన్ని సున్నితంగా స్ట్రెచ్ చేయడం, యోగా లాంటివీ.. నిద్రకు సహకరిస్తాయి. అయితే, ఇలాంటి దినచర్యలను పాటించడం కేవలం స్వల్పకాలిక పరిష్కారం కోసమే కాదు.

ఇది పిల్లల్లో భావోద్వేగ పరంగా, మానసికంగా సానుకూల మార్పు తీసుకొస్తుంది. స్థిరమైన, ప్రశాంతమైన దినచర్య.. పిల్లలకు స్వీయ నియంత్రణపై నైపుణ్యాన్ని నేర్పుతుంది. దీర్ఘకాలంలో పిల్లలు ఒత్తిడిని నిర్వహించడానికి సన్నద్ధమవుతారు. మెరుగైన భావోద్వేగాలను కలిగి ఉంటారు. మంచినిద్ర వేసే ఈ పునాది.. పిల్లల తరువాతి జీవితంలో మానసిక ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని పలు సర్వేలూ చెబుతున్నాయి.

**ఎవరెవరికి ఎంతెంత?**

- ఏడాదిలోపు పసిపిల్లలకు.. రోజుకు 12 నుంచి 16 గంటల నిద్ర అవసరం ఉంటుంది.
- ఏడాది నుంచి రెండేళ్ల చిన్నారులు 11 నుంచి 14 గంటలు నిద్రపోవాలి.
- మూడు నుంచి ఐదేళ్లలోపు వారికి .. రోజుకు 10 నుంచి 13 గంటలు నిద్రపోతే ఆరోగ్యం.
- పాఠశాలకు వెళ్లే ఆరు నుంచి పన్నెండేళ్ల పిల్లలు రోజుకు 9 నుంచి 12 గంటలు నిద్రపోవాలి.
- యుక్త వయసులోకి వచ్చిన వారు ప్రతిరోజూ 8 నుంచి 10 గంటల వరకు నిద్రించాలి.

**మంచి నిద్ర రావాలంటే..**

- పిల్లలు మంచి నిద్రపోయేలా వారి వయసుకు తగ్గట్లుగా కొన్ని అలవాట్లు చేయాలి. పడుకునే ముందు పిల్లలు రిలాక్స్ కావాలి. 'బెడ్ రొటీన్స్'ను అలవాటు చేయాలి.
- చిన్నారుల రాత్రి భోజనాన్ని త్వరగా ముగించాలి. అలాగే, రాత్రిపూట డిన్నర్ లైట్‌గా ఉండేలా చూసుకోవాలి.
- రాత్రిపూట నిద్రపోవడానికి మారాం చేసే పిల్లలకు పెరుగన్నం, అరటిపండును తినిపిస్తే.. త్వరగా పడుకునే అవకాశం ఉంటుంది.
- పడుకునే ముందు పిల్లలకు గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే.. త్వరగా నిద్రపోతారు.
- ఇంట్లో అందరూ ఒకే సమయానికి నిద్రపోతే.. వారితోపాటు పిల్లలూ నిద్రలోకి జారుకుంటారు.
- సాయంత్రంపూట పిల్లలు ఔట్‌డోర్స్ గేమ్స్‌లో పాల్గొనేలా చూడాలి. దీనివల్ల వారి శరీరం అలిసిపోయి.. త్వరగా నిద్రపోవడానికి ఆస్కారం ఉంటుంది.

# పసుపు, అల్లం రెండింటినీ కలిపి రోజూ తినండి..

## అనేక లాభాలను పొందవచ్చు!

పసుపు, అల్లం ఒకే జాతికి చెందినవి. వీటి కొమ్ములు (వేర్లు) ఒకే రకంగా ఉంటాయి. ఇవి %ఆఅ-స్త్రఆఎవతీఖఎఖవ% అనే జాతికి చెందిన వేరు మొక్కలు. ఇవి రెండూ దాదాపుగా ఒకే రకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వీటిని మనం వంటల్లో రోజూ వాడుతూనే ఉంటాం. అయితే ఈ రెండింటి కాంబినేషన్ ఎంతో శక్తివంతమైందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, అల్లాన్ని కలిపి రోజూ తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని అంటున్నారు. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు. ఇందులో జింజరాల్‌తోపాటు కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ఎంతో సహాయం చేస్తాయి. అందువల్ల ఈ రెండింటి మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



**నొప్పులు, వాపులకు..**

పసుపు, అల్లం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ సమస్యను తగ్గిస్తాయి. కీళ్ల నొప్పులు, వాపులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**సీజనల్ వ్యాధులకు..**

ఈ మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తింటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ మిశ్రమంలో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. కనుక ఈ సీజన్‌లో ఈ మిశ్రమాన్ని మరిచిపోకుండా రోజూ తినాలి. దీన్ని తింటే జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. వికారం, కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

పసుపు, అల్లం మిశ్రమాన్ని తింటుంటే హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీన్ని తింటే బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం పసుపు, అల్లం మిశ్రమంలో న్యూరో ప్రొటెక్టివ్ గుణాలు ఉంటాయి. అంటే ఈ మిశ్రమాన్ని తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుందన్నమాట. మెదడులో ఉండే వాపులు తగ్గిపోతాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. రోజూ చిన్న అల్లం ముక్కను కాస్త దంచి అందులో కొద్దిగా పసుపు కలిపి తినవచ్చు. లేదా నీటిలో ఈ రెండింటినీ వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. ఇలా పసుపు, అల్లం మిశ్రమం మనకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.

# బాధగా తింటున్నారా బరువు పెరుగుతారు!

బరువు తగ్గేందుకు ఆహారపు మోతాదు తగ్గించడం, పదార్థాల్లో మార్పులు చేసుకోవడం మాత్రమే కాదు. ఆహారం పట్ల మన దృక్పథాన్ని కూడా స్పష్టంగా, సానుకూలంగా ఉంచుకోవాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. మనసు నిండా అపరాధ భావన పెట్టుకుని ఆరోగ్యకరమైనది తిన్నా సరే, అది శరీరానికి అనారోగ్యాన్నే చేకూరుస్తుందని అంటున్నారు. అందుకే బరువు తగ్గే క్రమంలో ఆహారంతో మన అనుబంధం ఎలా ఉండాలన్నదానికి సంబంధించి కొన్ని సూచనలు చేస్తున్నారు.

**మనసారా తినండి**

మైండ్‌ఫుల్‌నెస్ అనేది ఏ పనిలోనైనా ముఖ్యమే. అంటే చేస్తున్న పని మీద పూర్తి ఏకాగ్రత. అలాగే ఆహారం విషయంలోనూ. మనం ఏం తింటున్నాం, దాని రంగు, ఆకృతి, పోషకాలు, రుచి వీటన్నింటినీ అనుభవిస్తూ తినడం వల్ల పొట్టకు తిన్న అనుభూతితో పాటు శరీరానికి ఆరోగ్యం చేకూరుతుంది.

బరువు తగ్గాలంటే ఇది ఈ సమయంలో ఇంతే తినాలి%ఔ% అన్నట్టుగా కాకుండా, ఒక రోజు మొత్తంలోనో ఒక వారం మొత్తంలోనో మనం పూర్తి చేయవలసిన ఆహార లక్ష్యాలను పెట్టుకుని, వాటిని మనసుకు నచ్చిన వేళల్లో నచ్చిన విధంగా తినే ఏర్పాటు చేసుకుంటే పని సులభం అవుతుంది.

**చోడ్‌దో**

అప్పుడప్పుడు మనం టెంప్ట్ అయిపోయి తినవద్దు అనుకున్న ఆహారాన్ని కూడా తినేస్తుంటాం. అలాంటప్పుడు 'ఇంక ప్లాన్ మొత్తం నాశనం అయిపోయినట్టే'%ఔ% అని ఫీల్ అవ్వకుండా, ఇవాళ నాకు నచ్చిన ఆహారాన్ని ఎంజాయ్ చేశాను, రేపటి నుంచి మళ్లీ నా ప్రణాళికను అనుసరిస్తాను అనుకోవచ్చు. లేకపోతే అపరాధ భావనతో కీరాదోసకాయలాంటి ఆరోగ్యకరమైన దాన్ని తిన్నా, అది కూడా మన బరువు పెరిగేలా పనిచేస్తుంది. పూర్తిగా నములుతూ, నెమ్మదిగా, ఆకలిని గమనిస్తూ ఆహారం తీసుకోవడం అన్నది హాయిగా బరువు తగ్గేందుకు ఒక మంచి చిట్కా. ఇలా గమనించడం వల్ల నిజమైన ఆకలి లేదా ఊరికే ఆకలిలాగా కలిగే సంకేతాల మధ్య తేడా పసిగట్టవచ్చు. ఎవరైనా నచ్చిన ఆహారాన్ని తినేందుకు అర్హులే. కానీ కొన్ని లక్ష్యాలు సాధించడం కోసం మార్పులు చేసుకున్నా, మనం వాటిని పూర్తి స్థాయిలో పాటించలేక పోవచ్చు. అలాంటప్పుడు మనకు చేతకాదు, నియంత్రణ లేదు.. ఇలా అనుకోకుండా, ఎదుటి వారి పట్ల చూపినట్టే మన పట్ల మనం కూడా సహానుభూతి చూపించుకోవచ్చు. అలా చేయడం వల్ల మరింత బలంగా తయారవుతాం.



# కండరాలకు సత్తువనిద్దాం

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకంగా శ్రమించడం చాలా అవసరం. అందుకోసమే చాలామంది జిమ్‌లకు వెళ్తుంటారు. అలాంటివాళ్లకు కండరాల దృఢత్వాన్ని పెంచే సప్లిమెంట్స్ అవసరం. అయితే అవి సహజసిద్ధమైనవై ఉండాలి. రోజువారీ ఆహారం ద్వారా లభించాలి. సంతులిత ఆహారం, తగినంత విశ్రాంతి, నియమబద్ధమైన వ్యాయామం వల్ల కండరాలు శక్తిమంతం అవుతాయి.

క్రియాటిన్: కండరాలను బలంగా ఉంచడంలో క్రియాటిన్ కీలక పాత్ర పోషిస్తుంది. కోడి మాంసం, సాల్మన్, ట్యూనా, కాడ్ లాంటి చేపల్లో ఇది పుష్కలంగా ఉంటుంది. వెయిట్ లిఫ్టింగ్, స్ప్రింటింగ్ లాంటివి చేసేవారికి క్రియాటిన్ చాలా అవసరం. కండరాలు ఎక్కువ మొత్తంలో నీటిని నిల్వ చేసుకునేందుకు ఇది పయోగపడుతుంది.

బీటెయిన్: ఇది బీట్‌రూట్, పాలకూర, కినోవా, మొరంగడ్డ, వీట్ బ్రాన్ మొదలైన వాటిలో పుష్కలంగా ఉంటుంది. ఈ బీటెయిన్ కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. వ్యాయామం చేసే సమయంలో ఇది మజిల్ ఎండ్యూరెన్స్, హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

కార్నిటైన్: మైటోకాండ్రియా కణాలకు ఫ్యాటీ ఆమ్లాలను రవాణా చేసేదే కార్నిటైన్. ఇది ఎక్కువగా మాంసం (రెడ్‌మీట్), పౌల్ట్రీ, పాల పదార్థాలు, అవకాడో, ఆస్పారగస్ తదితర ఆహార పదార్థాల్లో ఉంటుంది. వ్యాయామం చేసే వాళ్లు వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. ఇది కండరాల బలహీనతను తగ్గిస్తుంది. రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తుంది.

అమైనో ఆమ్లాలు: బ్రాంచ్డ్ చెయిన్ అమైనో యాసిడ్స్ (బీసీఏఏ)లో ల్యూసిన్, ఐసోల్యూసిన్, వాలిన్ వంటి అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి పాల పదార్థాలు, సోయాబీన్స్, లెంటిల్స్, గింజలు, విత్తనాలు, గుడ్లలో పుష్కలంగా ఉంటాయి. వ్యాయామం సమయంలో కండరాలు ఈ అమైనో ఆమ్లాలను నేరుగా ఖర్చు చేస్తాయి. దానివల్ల మజిల్ బ్రేక్ డౌన్ జరగదు. ఈ బీసీఏఏలు అధిక వ్యాయామం సమయంలో ఏర్పడే కండరాల బలహీనతను తగ్గిస్తుంది. అలాగే కండరాలు దెబ్బతిన్నప్పుడు, ఇవి త్వరగా నయం చేస్తాయి.





తన బిడ్డ మొదటి అడుగు వేసిన క్షణం గుర్తొచ్చి కన్నీరు ముద్దాడిన తల్లి.. ఆ బిడ్డే ఆస్తి కోసం తన్నిపారేస్తే..? గర్భంలో తొమ్మిది నెలలు మోసిన 'అమ్మ'తో పాటు 'నాన్న'నూ వదిలించుకుని వృద్ధాశ్రమ ద్వారం దగ్గర వదిలేస్తే..? 'పేగుబంధం' తెగిపోయే శబ్దం గుండె చీల్చి వినిపిస్తోంది.!! తన చేతుల్లో 'గోరుముద్దలు' పెట్టి పెంచిన కొడుకు నేడు ఆస్తి కోసం తల్లి చేతికి 'ముద్దన్నం' కూడా పెట్టకుండా వదిలేస్తున్నాడు.! రాత్రిళ్లు కన్నీళ్లు కారుస్తూ మేల్కొని కూర్చున్న తండ్రిని 'బాధ'అనే పేరుతో బయటకు తోసేస్తున్నాడు.! ఒంటరి గదిలో మూలన కూర్చొని 'మనం ఇల్లు కట్టినవాళ్లమే కానీ, ఈ ఇంట్లో మనకు చోటు లేదా'.? అని కన్నీరు మున్నీరవుతున్న వృద్ధుల గుండె చప్పుడు వింటే రాయి కరిగిపోతుంది. గడిచిన రెండేళ్లలోనే 3,300కి పైగా వృద్ధులు ఫిర్యాదులు పెట్టుకోవాల్సి రావడం%ా% తెలంగాణ వృద్ధుల జీవన ప్రమాణాలలో దేశంలో చివరి స్థానంలో నిలవడం%ా% రేపటి రోజుల్లో 17 శాతం మంది వృద్ధులుగా మారిపోతారని అంచనా వాస్తవయ పేగుబంధం ఎంత ముక్కలవుతుందో చెప్పకనే చెబుతోంది.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

# తెగి'పోతున్న' పేగుబంధం!









## పేగుబంధం ఎక్కడ.?

కొడుకులు, కోడళ్ల మాటలతో అవమానించబడుతున్న అమ్మానాన్నలు.. కన్నీళ్లు మింగేస్తూ 'మనం మోసిన బిడ్డలే నేడు శవపేటికవై మన జీవితాన్ని ముంచేస్తున్నారు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో పండుగల సందడితో గడిపిన వారు.. నేడు ఒంటరి గదుల్లో మరణం కోసం ఎదురుచూస్తూ వేదనలో కుళ్లిపోతున్నారు.







## చివరి మాట

వృద్ధాప్యం ఒక శాపమవుతోంది.. ఒంటిరితనం ఒక గాయమవుతోంది.. నిరాదరణ ఒక దుఃఖమవుతోంది.. కనురెప్పల కిందే కన్నీటిని అదిమిపెట్టి శాశ్వతంగా కన్నుమూయడానికి 'మరణం శరణం గచ్ఛామి' అంటూ బలిపీఠమెక్కుతున్న అమ్మానాన్నలు ఎందరో..ఈ లోకంలో.! మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలై ప్రతివాడి కళ్లనూ 'పచ్చ (నోట్ల) కామెర్లు' కమ్ముకుపోయి.. ఏం సంపాదించావని ప్రశ్నిస్తుంటే..? సమాధానం చెప్పలేక మూగబోతున్న 'నానమ్మ-తాతయ్య'లు ఎందరెందరో.! కాళ్లు తడువకుండా సముద్రాన్ని దాటగలిగినా.. కళ్లు తడువకుండా జీవితాన్ని దాటలేక ముసలితనంలో జీవితాన్ని చాపలా ముడిచేసుకుంటూ అర్ధంతరంగా ఆహుతి అవుతున్న 'అమ్మమ్మ-తాతయ్య లెందరెందరో.. ఈ సభ్యసమాజంలో.! 'వెళ్లిపోతున్నారు'.. సుదీర్ఘ జీవన పోరాటంలో తమవారి బాగోగుల కోసం అహర్నిశలు శ్రమించి బంగారు భవిష్యత్తుకు మార్గం వేసిన వారు మనసు చంపుకోలేక 'వెళ్లిపోతున్నారు'.. అయినవారి కోసం అన్నీ ఇచ్చి తమకేమీ మిగిల్చుకోని వారు అభాగ్యుల్లా వెళ్లిపోతు న్నారు..గోరుముద్దలు తినిపించి విద్యాబుద్ధులు నేర్పించి బతుకు పోరాటంలో ఉన్నత స్థానం కల్పించి 'బరువు-బాధ్యతలు' తీర్చుకున్నవారు తల్లడిల్లి'పోతున్నారు'... అందరూ ఉన్నా పలకరించేవారు లేక కనుమరుగై పోతున్నారు..!తల్లిదండ్రులను వదిలేస్తే సమాజం బతకదు. వృద్ధాప్యం శాపం కాదు.. సమాజం ఇవ్వాల్సిన గౌరవం, కుటుంబం ఇవ్వాల్సిన బాసట, ప్రభుత్వం అందించాల్సిన భరోసా ఉంటే అది జీవితపు స్వర్ణ యుగం అవుతుంది. లేకపోతే, ప్రతి ఇంట్లో కన్నీరే మిగులుతుంది!

## కన్నవారు కసిరించుకోవడంతో 'కుమిలి' పోతున్నరు

### మనస్తాపంతో ఇళ్లు 'వదిలి' పోతున్నరు.. కానరాని లోకాలకు 'కదిలి' పోతున్నరు'



- 2036 నాటికి తెలంగాణలో వృద్ధుల జనాభా 17.1%
- వృద్ధుల జీవన ప్రమాణాలలో తెలంగాణ చివరి స్థానం
- ఆస్తుల కోసం 'పేరెంట్స్'ను వెళ్లగొడుతున్న పిల్లలు
- రెండేళ్లలో 3308 మంది సీనియర్ సిటిజన్ల ఫిర్యాదులు
- రాష్ట్ర ప్రభుత్వం ఆర్డీఓల ఆధ్వర్యంలో 'ట్రిబ్యునల్ల' ఏర్పాటు

### నేడు 'జాతీయ వృద్ధుల దినోత్సవం'

#### రెండు ఏళ్లలోనే 3,308 ఫిర్యాదులు

ఆస్తుల కోసం తల్లిదండ్రులను గదుల నుంచి, ఇళ్ల నుంచి, చివరకు జీవితం నుంచి తోసిపారేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. గడచిన రెండు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 3,308 మంది సీనియర్ సిటిజన్లు అధికారులకు ఫిర్యాదులు పెట్టుకోవాల్సి వచ్చింది. కేసులు ఎక్కువగా కరీంనగర్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో నమోదవడం సమస్య తీవ్రతను బలంగా చెప్పేస్తోంది.



#### ట్రిబ్యునల్స్-అప్పీలేట్ అధికారులు

ఈ తరహా సమస్యలు అధికమవుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డీఓల ఆధ్వర్యంలో ట్రిబ్యునల్‌లు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అప్పీలేట్ అధికారులు ఏర్పాటు చేసింది. పిల్లలు వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఆర్థిక సహాయం చేయాలని, చట్టవిరుద్ధమైన ఆస్తి బదిలీలను రద్దు చేయాలని వీరు ఆదేశించే అధికారం కలిగి ఉన్నారు. అంతేకాకుండా tgseniorcitizens.cgg.gov.in ద్వారా లేదా మీసేవా కేంద్రాల ద్వారా కూడా వృద్ధులు ఫిర్యాదులు సమర్పించవచ్చు.

#### కన్నీటి సాక్షిగా వెళ్లిపోతున్న వృద్ధులు

ఒంటరితనం, కుటుంబ విభేదాలు, ఆస్తి వివాదాలు..ఈ మూడూ వృద్ధుల జీవితాన్ని బరువుగా మలుస్తున్నాయి. కొందరు ఆస్తుల కోసం పిల్లల చేతిలోనే హతమవుతుంటే, మరికొందరు ఒంటరితనం భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బయటకు 'రోగం'..అని చెబుతుంటే%ా% లోతుల్లో కారణం మాత్రం పుత్రుల నిరాదరణ స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి.

#### జీవన ప్రమాణాల్లో తెలంగాణ చివర

వృద్ధుల శ్రేయస్సును అంచనా వేసే వృద్ధుల జీవన నాణ్యత సూచికలో తెలంగాణ దేశంలోని 10 వృద్ధ రాష్ట్రాల్లో చివరి స్థానంలో నిలిచింది. రాజస్థాన్ 54.61 స్కోరుతో అగ్రస్థానంలో ఉండగా, తెలంగాణ కేవలం 38.19 స్కోరు మాత్రమే సాధించింది.

#### 2036 నాటికి 17% వృద్ధులు

ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్ఎఫ్ పీఏ) విడుదల చేసిన 'ఇండియా ఏజింగ్ రిపోర్ట్%-%2023' ప్రకారం తెలంగాణలో వృద్ధుల జనాభా వాటా 2021లో 11% ఉండగా,'2036 నాటికి 17.1%'కు చేరుతుందని అంచనా. అంటే రాబోయే రోజుల్లో ప్రతి 6 మందిలో ఒకరు వృద్ధుడే అవుతారు.

# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం






టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివర కు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు. గతేడాది చివరి నుంచి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు కలిసొచ్చింది. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా రెండు సెంచరీలు బాదిన భారత క్రికెటర్‌గానూ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు ఆసియా కప్‌లోనూ ఓపెనర్‌గా రాణిస్తే.. అతడిని పక్కనపెట్టడం మేనేజ్‌మెంట్‌కు సాధ్యపడదు. ఆసియా కప్‌తో పాటు- ఆరు నెలల వ్యవధిలో జరగబోయే టీ-20 సిరీసుల్లో ఏమాత్రం ప్రదర్శన సరిగా లేకపోయినా సంజు భవిష్యత్తు మరోసారి ప్రమాదంలో పడిపోవడం ఖాయం.

# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

### కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

### క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్



ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం


## టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్




ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని.. గతేడాది టీ-20ల్లో మూడు సెంచరీలు చేశాడని గుర్తు చేశాడు.



# శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం : రాబిన్ ఊతప్ప



యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

# యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై స్పందించిన ధనశ్రీవర్మ..!



టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై ఆయన మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ తొలిసారిగా స్పందించారు. విడాకుల సమయంలో కోర్టులో ఎదుర్కొన్న మానసిక వేదనను, ఆ తర్వాత జరిగిన టీ-షర్ట్ వివాదాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కోర్టులో తీర్పు వెలువరించే సమయంలో ఆమె తన భావోద్వేగాలను కంట్రోల్ చేయలేక, అందరితో కలిసి కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడింది. 'విడాకుల రోజున మేమిద్దరం కూడా మానసికంగా సిద్ధమయ్యే ప్రయత్నం చేసాం. కానీ, తీర్పు ఇవ్వబోతున్నప్పుడు, నా భావోద్వేగాలను అదుపు చేయలేకపోయాను. ఆ క్షణంలో నేను ఎంత బాధపడుతానో చెప్పలేక ఒక రకంగా ఏడ్చేశాను. ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు' అని చెప్పింది. విడాకుల సమయంలో చాహల్ ధరించిన 'బీ యువర్ ఓన్ షుగర్ డాడీ' అని రాసి ఉన్న టీ-షర్ట్ పెద్ద వివాదాన్ని రేపింది. దీనిపై ధనశ్రీ స్పందిస్తూ 'ఈ విషయంలో ప్రజలు నన్నే నిందిస్తారని మేం ముందే ఊహించాం. టీ-షర్ట్ గురించి తెలిసేలోపే.. నాపై నిందలు మోపుతారనే అభిప్రాయం ఏర్పడింది' అని తెలిపింది. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ టీ-షర్ట్‌కి సంబంధించిన వీడియోలను చూసి ఆమె ఆశ్చర్యపోయానని చెబుతూ.. 'అరే, వాట్సాప్‌లో చెప్పొచ్చు కదా! అలా ఎందుకు వేసుకున్నాడో?' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాలను ఎంతో పరిపక్వతతో చూసుకోవాలని భావించానని అన్నారు. 'ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే భావనతోనే అలా స్పందించాను' అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పరిస్థితిని వివరిస్తూ 'మహిళగా, బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ మినహాయించుకొని జీవనం సాగించాలని మనం నేర్చుకుంటాం. మన తల్లులు ఎంతో గౌరవంగా ఆ మాటలు చెప్పినట్లయితే, అది నిజమే' అని తెలిపారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు, తన భర్త చాహల్‌కు తాను అండగా నిలిచానని, చిన్న చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు అతనితో అంగీకారంగా ఉంటూ ఎప్పుడూ కృషి చేశానని ధనశ్రీ గుర్తు చేసుకున్నారు. చాహల్, ధనశ్రీ వర్మ 2020లో వివాహం చేసుకున్న తర్వాత ఐదేళ్ల వివాహ బంధం ముగియడంతో ఈ విడాకులు తీసుకున్న విషయం ఇటీవల వార్తల్లో నిలిచింది.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...





# డైరెక్టర్ గా షాక్ ఇచ్చిన చిరుత పిల్ల!

ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఈ బ్యూటీ టాలీవుడ్ కి %-%చిరుత%-% సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే గ్రాండ్ హిట్ అందుకుంది. కానీ ఆసక్సెస్ ని కంటున్యూ చేస్తూ తెలుగులో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. రెండు..మూడు తెలుగు సినిమాలతోనే బాలీవుడ్ కి పరిమితమైంది. కెరీర్ ఆరంభంలోనే హిందీ అవకాశాలతో బిజీ అయింది. కానీ నటిగా మాత్రం రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీగా లేకుండా దశాబ్దం పాటు ప్రయాణాన్ని కొనసాగించింది గానీ ఇండస్ట్రీలో నటిగా తన మార్క్ మాత్రం వేయలేకపోయింది. సినిమా ల్లో నటికంటే? సోషల్ మీడియాలో చిట్టిపొట్టి దుస్తుల్లోనే ఎక్కువగా ఫేమస్ అయింది. ఇన్ స్టా వేదికగా అమ్మడు చేసే అందాల రచ్చ అంతా ఇంతా కాదు. తాజాగా ఈ బ్యూటీ దర్శకురాలిగా కొత్త ప్రయాణానికి రెడీ అవుతోంది. అదీ ఆషామాషీ చిత్రం కాదు. ఏకంగా ఓ భారీ యాక్షన్ చిత్రానికే సంకల్పించింది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రలు పో షిస్తున్నారు. 1985 నేపథ్యంలో సాగే పిరియాడిక్ చిత్రమిది. ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది చిన్న చితాకా హీరో కాదు. నేహాశర్మ ట్యాలెంట్ ను నమ్మి ఏకంగా బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆయన సొంత నిర్మాణ సంస్థలోనే ఈ చిత్రం నిర్మాణం కానుంది. దీంతో నేహా శర్మ పేరు మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అమ్మడిలో క్రియేటివ్ యాంగిల్ కూడా ఉందా? అని చర్చించుకుంటున్నారు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి ఎరుక? అన్నట్లు ఎవరి ట్యాలెంట్ ఎంత? అన్నది ముందే అంచనా వేయ లేం. నటిగా ఫేం సాధించలేని బ్యూటీ దర్శకురాలిగా సక్సెస్ అయితే? ఆమె జాతకమే మారిపోతుంది. అసలే బాలీవుడ్ లో లేడీ డైరెక్టర్లు చాలా తక్కువ. క్రియేటివ్ రంగంలో మహిళలు కూడా రాణించాలని మేథా వర్గం కోరుకుంటోన్న నేపథ్యంలో? నేహా శర్మ కెప్టెన్ కుర్చీ ఎక్కడం ఇప్పుడో సంచలనం.



# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

## పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీక్రి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీక్రి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు - 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.



# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
21 ఆగస్టు 2025



# పోలీసులపై దాడి-మందుబాబుల పరారీ

- మందుబాబుల ఆగడాలు
- కానిస్టేబుల్-హోమ్ గార్డ్ లపై దాడి.!
- కోరుట్లలో అర్ధరాత్రి కలకలం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీర్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** మద్యం మత్తులో మందుబాబుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయి. అర్ధరాత్రి వరకు పీకలదాకా తాగుతూ అడ్డొచ్చిన వారినపై దాదడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి క్రమంలోనే కొందరు మందుబాబులు అర్ధరాత్రి దాటిన తర్వాత..విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేయడంతో అర్ధరాత్రి కోరుట్లలో కలకలం సృష్టించింది.

### పోలీసులపై దాడి-మందుబాబుల పరారీ

కోరుట్ల పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి మద్యం మత్తులో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పోలీసులపై దాడి చేసిన ఘటన కలకలాన్ని రేపింది. తాళ్లచెరువు ప్రాంతంలో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారని 100 నంబర్‌కు ఫిర్యాదు అందింది. వెంటనే 'బ్లూకోట్' డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ గంగాధర్.. హోమ్ గార్డ్



జహీర్ లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వారిని ఆపేందుకు ప్రయత్నించారు. అయితే మత్తులో ఉన్నవారు యూనిఫాంలో ఉన్న వారినే ఉద్దేశించి 'మీరు పోలీసులైతే ఏంట్రా..? భయపడాలా.? గతంలో 'మీ బ్లూకోట్' పోలీసులకు ఎన్నిసార్లు ఇవ్వలేదురా.? దొబ్బేయండి ఈడినుంచి..' అని సామూహికంగా విరుచుకుపడ్డారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన హోమ్ గార్డ్ జహీర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం దుండగులు అక్కడి నుండి పరారయ్యారు.

### గాయపడ్డ పోలీసులకు ఆసుపత్రిలో చికిత్స

గాయపడిన పోలీసు..హోంగార్డు జహీర్‌ను సహచర పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల ప్రకారం వారి ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వెల్లడించారు.

### పోలీసులు గాలింపు చర్యలు

ఈ ఘటనపై ఎస్ఐ చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ..కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన మత్తులో ఉన్న వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పట్టణంలో అర్ధరాత్రి వరకు విధి నిర్వహిస్తున్న పోలీసులపై దాడి జరగడం తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది.. 'ప్రజల రక్షకులపైనే దాడి చేస్తే..ఇక సామాన్యులకు రక్షణ ఏదీ.? అంటూ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మట్టి ప్రతిమలకే ఓటేద్దాం..!

## పీఓపీ బొమ్మల వైపు మొగ్గు చూపొద్దంటున్న ప్రకృతి ప్రేమికులు



- ఈనెల 23న భీమవరంలో 5వేల ఉచిత వినాయక పత్రిమలు పంపిణీ

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకు ప్రతి ఒక్కరూ పాటు.పడాల్సిన ఆవశ్యకత ఉంది. ఆయా దినోత్సవాల వేదికగా వక్తలు ప్రసంగాల్లో ఇవే అంశాలు ఊద రగొడుతున్నా. కొందరు మాత్రమే ఆచరిస్తున్నారు. ఏటా జరిగే వినాయక చవితి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో చేసిన విగ్రహాలే చవితి మండలాల్లో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. తద్వారా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది. పూజలు చేసిన పీఓపీ గణనాథుడి విగ్రహాలను నదులు, చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేస్తుంటారు. తద్వారా ఆ నీరు కలుషితమవుతోంది. ఈ నేపథ్యంలో నీటి కాలుష్యాన్ని నియంత్రించాలంటే మనం చేయాల్సిందల్లా పర్యావరణహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేడుకల నిర్వహణలో గొప్పలకు పోవద్దు. వినాయక చవితి వేడుక అంటే చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అంతా కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకుంటారు. ఇందుకుగాను వివిధ రకాల ఆకృతుల్లో గణపతి విగ్రహాలను వివిధ జిల్లాలతో పాటు వేరే ఊళ్లకు వెళ్లి మరీ కొనుగోలు చేస్తుంటారు. ఈ క్రమంలో వినాయక ప్రతిమను ఎంతకు కొనుగోలు చేశారో. దానిని భీమవరంకు తీసుకొచ్చి మండపంలో అమర్చేందుకు దాదాపు అంతే ఖర్చవుతుంది. అంత చేసినా కూడా అది పీఓపీ విగ్రహం కావడంతో నిమజ్జనం అనంతరం రసాయనాలు నీటిలో కలిసి కాలుష్యం ఏర్పడుతుంది. ఇంటి వద్ద కాకుండా వీధుల్లో ఎవరికి వారు పక్కవీధిలో ఏర్పాటు చేసిన దానికంటే పెద్ద ప్రతిమ ఏర్పాటు చేయాలన్న తలంపుతో ప్లాస్టర్ ఆఫ్‌పారిస్తో తయారుచేసినవి ఉపయోగిస్తున్నారు. గొప్పలకు పోకుండా మట్టి విగ్రహాలు ఏర్పాటుచేస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు ఖర్చు తగ్గించుకోవచ్చని, ఆ డబ్బును అన్నదానం వంటి వాటికి ఉపయోగించవచ్చని అంటున్నారు.

### అవగాహన కల్పిస్తున్నా..

పర్యావరణానికి హాని కలిగించే పీఓపీ విగ్రహాల స్థానంలో మట్టి ప్రతిమలను చవితి వేడుకల్లో వినియోగించాలని, గత 13 ఏళ్లుగా భీమవరం భగవాన్ ప్లాజా వద్ద జైత్ర బిజ్ సొల్యూషన్స్ అధ్వర్యంలో ఉచిత వినాయక పత్రిమల పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా ఈనెల 23వ తేదీన 5 వేల ఉచిత వినాయక పత్రిమలను అందించడం జరుగుతుందని ప్రకృతి ప్రేమికులు పేర్కొన్నారు. చవితి పండగొస్తే నగరంలోని ప్రతి వీధిలోనూ వినాయక మండపాలు వెలుస్తాయని, ఐదు నుంచి 20 అడుగుల ఎత్తయిన గణనాథుడి విగ్రహాలను ప్రతిష్టించి మూడు నుంచి 21 రోజుల వరకు పూజలు చేస్తుంటారు. మనం నిర్వహిస్తున్న ఈ వేడుకల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా మట్టి ప్రతిమలను వినియోగిస్తే.. అందరికీ మేలు కలుగుతుందని ప్రకృతి ప్రేమికులు చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం, యర్రంశెట్టి శివకృష్ణ, తదితరులు కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ త్రీ కే రన్ లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

- కొత్తపేట అచా చౌరస్తా నుండి ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం వరకు త్రీ కె 3కిలోమీటర్లు రన్

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ యువత డ్రగ్స్ కి మద్యపానానికి అలవాటు కాకూడదని స్కూలు అయిపోయిన వెంటనే గ్రౌండ్లకు పరుగులు తీయాలని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందు సాగాలని కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో మద్యపానాన్ని మానండి క్రీడలకు ప్రోత్సాహంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కే రన్ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా త్రీ కే రన్ పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి , ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్%ు%రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శివసేనా రెడ్డి ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి ఇండోర్ స్టేడియం వరకు రన్ చే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...




# మట్టి గణేషులను వాడదాం-పర్యావరణాన్ని కాపాడుదాం

- ప్రకృతి ప్రసాధించిన రంగులతో చెరువులకు పునర్జీవం పోదాం
- మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కెవీఎల్ఆర్ మాట్లాడుతూ. హిందూ బంధువులందరూ ప్రతిష్టాత్మకంగా జరుపుకునే నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. చెరువులను, ప్రకృతిని పరిరక్షించుకోవాలంటే రంగు రంగుల విఘ్నేశ్వరులకు స్వస్తి చెప్పి... మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. ప్రకృతిని నువ్వు కాపాడితే - అది నిన్ను విలయం నుంచి కాపాడుతుందని కేవీఎల్ఆర్ చెప్పారు. లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిని, నైపుణ్య శిక్షణను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు అందిస్తూనే... ప్రకృతి వనరులను ఎలా కాపాడుకోవాలని మా టీమ్ తెలియజేస్తుందని కిచ్చెన్నగారు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ, భక్తులు, యువకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలకు విద్యుత్ తీగలు, గుంతలను... స్వామి ఊరేగింపులో పసిగట్టి ప్రాణాలు కాపాడుకోవాలని కేవీఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు.



# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, మోటై రమేష్, బుక్క పాండురంగారెడ్డి, ఎడ్ల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, గాదె కుమార్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నిరంజన్, నవీన్ కుమార్, చందం శ్రీకాంత్, సంతోష్, వెంకటరమణ, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల శివ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయానికి వెండి విరాళం



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** స్థానిక మెంటేవారితోటలో వేంచేసి ఉన్న శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠానికి బుధవారం చోడిశెట్టి నాగేశ్వరరావు, దుర్గాదేవి దంపతులు 108 గ్రాముల వెండిని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు . ఆలయ అభివృద్ధి కమిటీ దాతల సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ జట్టుకు మేనేజర్ గా ప్రశాంత్ నియామకంపై హర్షం

## ప్రశాంత్ యూత్ అధ్వర్యంలో కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీ





**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** ఆసియా కప్ భారత జట్టుకు మేనేజర్ గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పులపర్తి వెంకట ప్రశాంత్ నియమితులు కావడంపై పలువురు వక్తలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రశాంత్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ యూత్ నాయకులు కొప్పినీడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబులు మాట్లాడుతూ ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్ లకు ఇండియా టీమ్ కు ప్రశాంత్ నియమితులు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పదవితో భీమవరం ఖ్యాతిని మరోసారి పెంచుతున్నారని, రానున్న రోజుల్లో ప్రశాంత్ మరెంత ఉన్నత పదవులను అధిరోహించాలని అన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎంతో ఉన్నత బాధ్యతలు చేపడుతున్న ప్రశాంత్ భారత్ జట్టుకు మేనేజర్ గా నియమితులు కావడం గర్వించదగ్గ విషయమన్నారు. దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్ లు జరగనున్నాయని అన్నారు. కార్యక్రమంలో గునుపూడి జనసేన నాయకులు సంకర దాసు, వద్దీ మహేష్, తూటాలు రమేష్, యర్రంశెట్టి రాజేష్, పరశురాముడు, కొత్తపల మహేష్, పాశం హరిప్రసాద్, మిరియాల హరి, పైలా మహేష్, వింజరపు హేమంత్, మనోజ్, కఠారి ప్రభాకర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం

**జర్నలిజం రంగంలో పేదల పక్షాన వ్రాసిన కథనాలకు అరుదైన గుర్తింపు**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు డా.కాయితి శంకర్ సాధించిన అరుదైన గౌరవానికి జగిత్యాల వేదికైంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు దక్కించుకున్న సందర్భంగా స్థానిక మాధవ నిలయంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి ఆకారపు కేశవరాజు బుధవారం ఘన సన్మానం నిర్వహించారు.

**పేదల కష్టాలను వెలుగులోకి తెచ్చిన కలం :** జర్నలిజం రంగంలో పేద ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచినందుకు డా.శంకర్‌కి మెక్సికో అమెరికా టొలాసా యూనివర్సిటీ ఈ నెల 17న షోలాపూర్‌లో అవార్డు ప్రధానం చేసింది. ఈ అవార్డు దక్కించుకోవడం జర్నలిజం వర్గాలకే గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

**నిస్వార్థ సేవకు లభించిన గుర్తింపు :** సన్మాన సభలో మాట్లాడిన జాతీయ కార్యదర్శి కేశవరాజు 'సమాజంలో నిస్వార్థంగా కృషి చేసిన వారికి మాత్రమే చరిత్రలో గుర్తింపు ఉంటుంది. డా.శంకర్ సాధించిన ఈ అవార్డు నిజంగా గర్వించదగినదని' అన్నారు. ఈ వేడుకలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణచారి, బెజ్జెంకి సుభాష్ (విహెచ్‌పి జిల్లా సహ కార్యదర్శి), బొమ్మెర సత్యం (సేవా భారతి జిల్లా ప్రముఖ్), జిల్లా సేవా సహ ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# 'తెలుగు భాషా దినోత్సవ వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ'



**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** ఈనెల 22 నుంచి 29వ తేది వరకు భీమవరం పరిసర ప్రాంతాల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గన్నాబత్తుల తులసమ్మ ట్రస్ట్ ఛైర్మన్ గన్నాబత్తుల శ్రీనివాస్, సంస్కార భారతి కార్యదర్శి చెరుకువాడ రంగసాయిలు అన్నారు. భీమవరం వెంకట్రామ థియేటర్ హాల్లో బుధవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో భాగంగా భీమవరం, పాలకోడేరు, వీరవాసరం లోని విద్యార్థిని విద్యార్థులకు తెలుగుపద్యాలు, కవితలు, సామెతలపై పోటీలను నిర్వహిస్తామన్నారు.

# పాలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ



**నేటి సాక్షి, ఇరగవరం/భీమవరం, ఆగస్టు 20 :** ఇరగవరం మండలంలో కోలివైయున్న ఉమా సహిత పాలేశ్వర స్వామి వారి ఆలయాన్ని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో మహా సంప్రోక్షణ, కలశ స్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆటో యూనియన్ అధ్యక్షులుగా రెడ్డి ప్రశాంత్



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 20 :** నల్లబెల్లి తెలంగాణ ఆటో యూనియన్ కమిటీ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. ఆ ఎన్నికల్లో రెడ్డి ప్రశాంత్ ఏకగ్రీవ గ్రేహకుడిగా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కొత్తగా ఏర్పడిన కమిటీ పదవులు ఈ క్రింది విధంగా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులు బస్వరాజుల శ్రీను,అధ్యక్షులు రెడ్డి ప్రశాంత్, ఉపాధ్యక్షులు కామెర శ్రీకాంత్,కార్యదర్శి నాద్దునూరి మహేందర్, కోశాధికారి సామల సారంగం, సహాయ కార్యదర్శి మర్రి ఐలయ్య ఎన్నికయ్యారు.కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు ఆటో యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని సభ్యుల హక్కులు పరిరక్షిస్తూ సేవలో నిమగ్నమవుతానని హామీ ఇచ్చారు.

# భావితరాల్లో భరోసా నింపిన స్వర్గీయ రాజీవ్ గాంధీ

- మహబూబ్ నగర్ డిసిసి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి
- ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** దూరదృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద బుధవారం భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ. రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘనంగా మధుసూదన్ రెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ ప్రసంగించారు. ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని దేశ ప్రజల హృదయాల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి, శస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన మహనీయుడు, విజినరీ నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలన్న లక్ష్యంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారికి దక్కుతుందని వారి సేవలను మధుసూదన్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నుండి 'సన్నబియ్యం' ప్రభుత్వ సంచుల్లోనే.!!

- రేషన్ కార్డు దారులకు తెలంగాణ ప్రభుత్వ శుభవార్త
- సంచులపై 'ఇందిరమ్మ అభయహస్తం' పేరిట 6 గ్యారంటీల వివరాలు






**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రంలోని పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యం ముందుగానే ఒకేసారి పంపిణీ చేయడంతో ఆగస్టు వరకు సరఫరా నిలిచిపోయింది. అయితే వచ్చే నెల సెప్టెంబర్ నుంచి మళ్లీ రేషన్ పంపిణీ ప్రారంభమవనుంది. ఈ సారి మాత్రం రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఒక ప్రత్యేక కానుక అందిస్తోంది.

### ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక సంచుల్లోనే రేషన్

ఇకపై రేషన్ కార్డు దారులు బియ్యం తీసుకువెళ్లడానికి బయట సంచులు కొనాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన సంచులను ఉచితంగా అందిస్తోంది. ఈ సంచులపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలతో పాటు 'ఇందిరమ్మ అభయహస్తం' పేరుతో ఆరు గ్యారంటీల వివరాలు ముద్రించబడ్డాయి.సాధారణంగా మార్కెట్‌లో ఇలాంటి సంచులు కొనాలంటే కనీసం రూ.50 వరకు ఖర్చు అవుతుంది. కానీ పేదల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగానే అందించడం విశేషం. ఇప్పటికే ఈ సంచులను రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్ డీలర్లకు పంపిణీ చేశామని అధికారులు వెల్లడించారు.

### ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

ప్రజా ప్రయోజనాలే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందించడం ప్రభుత్వ పేదలపట్ల కట్టుబాటును తెలియజేస్తోందన్నారు. 'ఇకపై బియ్యం తీసుకెళ్లేందుకు సంచులు కొనాల్సిన పనిలేదు. ప్రభుత్వం అందించే సంచుల్లోనే రేషన్ వస్తుంది. ఇది పేదలకు చాలా ఉపయుక్తం' అని ఆమె అన్నారు.

### సన్నబియ్యాన్ని సంతోషంగా తింటున్న ప్రజలు

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యాన్ని అందరూ ఆనందంగా తింటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ఇప్పుడు రేషన్ సంచులు కూడా ఉచితంగా ఇవ్వడం రేషన్ కార్డు దారులకు మరో వరంగా మారింది' అని పేర్కొన్నారు.

### ప్రజల సౌలభ్యం కోసం

సాధారణంగా రేషన్ తీసుకునే వారికి ఇంటి నుంచి సంచులు తెచ్చుకోవడం ఒక పెద్ద తంటా అవుతుంది. పేద కుటుంబాలు కొత్త సంచులు కొనాలంటే అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే సంచుల్లోనే రేషన్ ఇవ్వడంతో కార్డు దారులు కేవలం రేషన్ షాపుకి వెళ్లి సులభంగా బియ్యం తెచ్చుకోవచ్చు. దీంతో పేదల రోజువారీ జీవనంలో ఒక చిన్న సౌలభ్యం, కానీ పెద్ద ఉపశమనం లభించనుంది.మొత్తానికి చెప్పాలంటే..'' సెప్టెంబర్ నుండి పేదల కడుపులు సన్నబియ్యంతో నిండుతుంటే, వారి చేతులు ప్రభుత్వ సంచులతో



నిండనున్నాయి'..ప్రభుత్వ సంక్షేమం పేదల గృహాల్లో సాక్షాత్కారమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# చెక్ డ్యామ్ కొట్టుకుపోయినట్లు నిరూపించాలి



- కేటీఆర్ కు సూటిగా సవాల్ విసిరిన పాలమూరు డిసిసి అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** రాచాల వద్ద చెక్ డ్యామ్ కొట్టుకుపోయినట్లు కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా, ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో తప్పుడు సమాచారాన్ని, అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ పై మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జియంఆర్) మండిపడ్డారు.దమ్ముంటే కేటీఆర్ చెక్ డ్యామ్ కొట్టుకుపోయినట్లు నిరూపించాలని, లేనిపక్షంలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ లో బుధవారం విలేకరులతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడారు.రాచాల వద్ద చెక్ డ్యామ్ తెగిపోలేదని, గతంలో వరద నీటిని మున్ గల్ చెడ్ చెరువు నింపడానికి గతంలోని ప్రభుత్వం గైడ్ వాల్ ను నిర్మించిందని, భారీ వరద ఉధృతికి ఆ గైడ్ వాల్ తెగి పంట పొలాల్లోకి నీరు వెళ్లిందన్నారు. గైడ్ వాల్ తెగి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఎమ్మెల్యే జియంఆర్ భరోసా ఇచ్చారు.చెక్ డ్యామ్ గురించి వాస్తవాలు పూర్తిగా తెలుసుకోకుండా ఎవడో అనామకుడు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్ లో కుర్చీని ట్విట్టర్ లో పెట్టేవారిని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని కేటీఆర్ ని ఉద్దేశించి తీవ్రంగా విరుచు కుపడ్డారు.మంగళవారం ఇరిగేషన్ శాఖ ఈఈ రాచాల వద్ద చెక్ డ్యాం ను పరిశీలించి, వరద ఉధృతితో చెక్ డ్యామ్ కు ఎలాంటి ముప్పు వాటిల్ల లేదని, చెక్ డ్యామ్ చెక్కుచెదరకుండా ఉందని రిపోర్ట్ ఇచ్చారని, అధికారులు ఇచ్చిన నివేదికను పక్కనపెట్టి, చెక్ డ్యామ్ కూలినట్టు ట్విట్టర్లో తప్పుడు ప్రచారం చేస్తూ కేటీఆర్ శునకానందం పొందుతున్నాడని ఎమ్మెల్యే మండిపడ్డారు.తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడమే కాక ముఖ్యమంత్రి ని ఉద్దేశించి పదే,పదే పిచ్చి వాగుడు మానుకుని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే సంస్కారంగా ఉంటుందన్నారు. లేకుంటే సన్యాసులుగా సంబోధించాల్సి వస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

# మత సామరస్యాన్ని ప్రోత్సహించడమే సద్భావనా దివాస్ లక్ష్యం

**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** శాంతి, జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని ప్రోత్సహించడమే సద్భావనా దివాస్ లక్ష్యమని పలు వక్తలు పేర్కొన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీమవరం క్విస్ఇండియా స్థూపం వద్ద బుధవారం సద్భావనా దివాస్, రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజీవ్‌ంధీ సాంకేతికత, సెల్ ఫోన్లను దేశానికి అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగసాయి, సత్యనారాయణరాజు, సీతారామరాజు, సురేష్, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



- **చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చేపల పెంపకంలో మత్స్యకారులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మత్స్యసహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల, రొయ్యల పచ్చళ్ళ దుకాణనన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల సహకారంతో మర్రిగడ్డ మత్స్యసహకార సంఘం వారి ఆధ్వర్యంలో చేపల,రొయ్యలతో పచ్చళ్ళు తయారీ చేసి బహిరంగ మార్కెట్ లో విక్రయించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి అనేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇటీవల జాతీయ మత్య పారిశ్రామిక దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించడం జరిగిందన్నారు. మన ప్రాంతం నుండి ఎక్కువగా 42 సొసైటీలు శిక్షణ తరగతులకు ఎంపికైనట్టు తెలిపారు. మన ప్రాంతంలో మిడ్ మానేరు,ఎగువ మానేరు, మల్కాపేట రిజర్వాయర్ వీటితోపాటు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు మత్స్య సంపద పెంపొందడానికి తోడ్పడుతున్నాయని తెలిపారు.. ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చెప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స సంపాదన పెరగడానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.. గతంలో మిడ్ మానేర్ పరిధిలో కేజీ కల్చర్ విధానంలో చాపల పెంపకానికి పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పెద్ద పీట వేస్తుందని అందులో భాగంగా జిల్లా పరిధిలో పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేసిందని తెలిపారు. దేశంలో మత్స్య సంపద పెరగాలని చేపలు ఆరోగ్యానికి మంచిదనీ , ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలి

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా సమ-ర్థవంతంగా పనిచేసే భారత దేశంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టారని,గ్రామ పంచాయతీలకు నేరుగా ఢిల్లీ నుండి నిధులు వచ్చేలా చేశారన్నారు. ప్రపంచానికి యువత వెన్నుముకని ఆనాడే గుర్తించి యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని,వారి నాయకత్వం లో భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడిందన్నారు. నేటి తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసికెళ్లాలని పిలుపునిచ్చారు. జవహర్ లాల్ నెహ్రు,ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ బాటలో నేడు రాహులు గాంధీ నడుస్తున్నారు. దేశంలోని అసమానతలు తొలగలని సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేశారని అన్నారు.దేశం కోసం రాజివ్ గాంధీ ప్రాణాలను అర్పించారని,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని వేడుకున్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటు పడలన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



## పశ్చిమగోదావరి జిల్లాలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** భీమవరంలో రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ.. భారతదేశానికి ఐటీ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మ-రవలేమని కొనియాడారు. అనంతరం పేదలకు పండ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంకెం సీతారామ్, జేఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.ఆకివీడు : - మాదివాడలోని గాంధీ పార్క్ నందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ నరసాపురం పార్లమెంట్ సభ్యులు, మాజీ టీడీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. భారత్ కు ఐటీని పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జంపన సుబ్రహ్మణ్యం రాజు,మోటుపల్లి గంగాధరరావు, వానపల్లి బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు. తణుకు : - మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ దిర్శిపో రామకృష్ణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని, కంప్యూటర్ రంగాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

# భీమవరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డేది ?



**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** భీమవరం పట్టణంలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నాయి. అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాణాలకు అనుమతి ఇచ్చేది టౌన్ ప్లానింగ్ అధికారులే అయినా అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తే వాటిని అడ్డుకోవాల్సింది టౌన్ ప్లానింగ్ అధికారులే. భీమవరం టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టణంలోని లూథరన్ హైస్కూల్ సమీపం, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా భవన నిర్మాణాలు చేస్తున్నట్లు పరిశీలనలో తేలింది. ఈ అక్రమ నిర్మాణం అడ్డుకోవాల్సిన మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించడం శోచనీయం. అక్రమ నిర్మాణాలను గుర్తించి ఆ తర్వాత నోటీసులు జారీచేసి కూల్చివేతలు ప్రారంభించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. దీంతో పట్టణ ప్రజల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు పలుఅవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాల చాటున కొంతమంది మున్సిపల్ అధికారులే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు పెట్టే అధికారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు కలిగి ఉన్నారు. అయినప్పటికీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 20 :** నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎండి సర్వర్ అనారోగ్యంతో మరణించారు. బాధిత కుటుంబానికి ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు కొండి అశోక్, పరికి పవన్, మురికి రవి, భాషబోయినా సమ్మయ్య, కొత్తపెల్లి రమణచారి, గాజు బిక్షపతి, కానుకం సాల్మహన్, కానుకం సాగర్, పోడేటి, కన్నీబోయినా రాజు, కిషోర్, కన్నీబోయినాసురేష్, బత్తిని హరీష్, కోడూరి సిద్దు, హెూల్, కొండి శెంకర్, మాదారపు రాజు, గణనబోయినా గణేష్, ఎండీ అంజాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హాకా రైతు సేవ కేంద్రాల ప్రారంభోత్సవం

## హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బుధవారం హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్( హాకా) రైతు సేవ కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంబందించిన అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం ఉదయం కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలోని నిమ్మకాయల వీధి, మిట్ట వీధి, రాములవారి గుడి వీధి, కాళికమ్మ గుడి తగితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, శైలజ, అధికారులతో కలసి పరిశీలించారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉండడం తో నీరు అక్కడే ఆగి పోయి అపరిశుభ్రత అవుతోందని అన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని కాలువలు శుభ్రం చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే నగరంలో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా తొలగించాలని అన్నారు. ప్రజలు కూడా తమనవంతు సహకారం అందిస్తే నగరం సుబ్రంగా ఉంటుందని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి. ఈ లు రాజు, శిల్ప, సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
గురువారం
21 ఆగస్టు 2025

## జూరాల 44 గేట్లు ఎత్తివేత

**ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వచ్చి చేరుతున్న వరద నీరు**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు బుధవారం భారీ వరద వచ్చింది. దీంతో ప్రాజెక్టు 44 గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ తరుణంలో మంగళవారం రాత్రి ఒక్కసారిగా ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా సంబంధిత అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఇది ఇలా ఉండగా ప్రాజెక్టు నుండి కోయిల్ సాగర్ కు కృష్ణా జలాల తరలింపు ప్రక్రియను అధికారులు ఇటీవల నిలిపివేశారు. ప్రాజెక్టు గేట్లు పెద్ద ఎత్తున తెరిచారన్న విషయం తెలుసుకున్న పర్యాటకులు పెద్ద ఎత్తున జూరాలను చూడటానికి తరలి వస్తున్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలం కొత్లాబాద్ కు చెందిన మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పరామర్శించారు. రాజిరెడ్డి తండ్రి దయ పల్లి సత్తిరెడ్డి మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్ ఆ గ్రామానికి వెళ్లి మృతుడి పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ యువసేన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి శ్రీకాంత్ యాదవ్ ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం నార్లోని కుంటలో మృతుడి కుటుంబ సభ్యులకు బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కురువ కేంగూరి శ్రీకాంత్ యాదవ్ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. నార్లోని కుంట గ్రామానికి చెందిన లక్ష్మన్న అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న శ్రీకాంత్ యాదవ్ ఆ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బులయ్య, నరసింహులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'డ్రంక్ అండ్ డ్రైవ్'లో పట్టుబడిన యువకుడికి జైలు శిక్ష

**రాయికల్ లో పోలీసుల ప్రత్యేక తనిఖీలు**

**నేటి సాక్షి - రాయికల్ :**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఓ యువకుడికి మూడు రోజుల జైలు శిక్ష పడింది. రోడ్లపై ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ ఎస్ఐ సుధీర్‌రావు తన సిబ్బందితో కలిసి శనివారం రాత్రి 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండలం హనుమండ్లపల్లి గ్రామానికి చెందిన ఆవుల సంతోష్ (23) వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అతడి రక్తంలో 242 %ఎమ్త్ర/100ఎశ్రీ% ఆల్కహాల్ స్థాయి ఉన్నట్లు బయటపడింది. దీంతో అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి సంతోష్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు సాధారణంగా జరిమానాలతో ముగిసే సందర్భాలు ఉన్నా, ఈ కేసులో అధిక స్థాయిలో ఆల్కహాల్ తాగి వాహనం నడపడం నిర్ధారణ కావడంతో కోర్టు కఠినంగా వ్యవహరించింది.

**డ్రంక్ అండ్ డ్రైవ్' ప్రాణాలకు ముప్పు :** ఈ సందర్భంగా జిల్లా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. 'మద్యం తాగి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు. రోడ్లపై నిరపరాధుల ప్రాణాలను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఎప్పటికప్పుడు కొనసాగుతాయి. ఎవరు పట్టుబడినా చట్టపరమైన శిక్షలు తప్పవ'ని స్పష్టం చేశారు.

# సింగల్ విండ్ పద్ధతిలో వినాయక మండపాలకు అనుమతి

- **వినాయకసాగర్ లో పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం.**
- **ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తుడా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వాళ్ళు మహోత్సవ కమిటీని సంప్రదించి అనుమతులు పొందాలని ఆయన కోరారు. ఈ నెల 27వ తేది జరిగే వినాయక చవితిని సాంప్రదాయబద్ధంగా చేసుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన చెబుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన వినాయక విగ్రహాల స్థానంలో మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 31 వ తేది నిమజ్జనం చేయాలని నిర్ణయించినందున ప్రజలంతా ఆ రోజు కేటాయించిన సమయం ప్రకారం మండపాల నుంచి విగ్రహాలను వినాయక సాగర్ కు తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికాం యంత్రాంగం చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఈ కాల్ సెంటర్ కు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఉచితంగా ఇస్తామని ఆమె తెలిపారు. గత ఏడాది ఐదు వందల అప్లికేషన్లు వచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విగ్రహ మండపాల ఏర్పాటు చేసుకోవడంతో పాటు నిమజ్జనానికి సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ హితమైన విగ్రహాలను ప్రజులు పూజించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సాగర్ లో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నిమజ్జన కమిటీతో కలసి వినాయక సాగర్ లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వినాయక మహోత్సవ కమిటీ కన్వినర్ సామంచి శ్రీనివాస్, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పోరేటర్ అన్నా అనిత, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరండి



- **ఈనెల 23న మదనపల్లి లో జరిగే బౌద్ధ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరండి**
- **బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మదనపల్లి బుద్ధుని కొండలో జరిగే బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు సమాజ హితం కోరే కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. పాలకుంట శ్రీనివాసులు నేడు పీలేరులో బాస్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మదనపల్లి బుద్ధుని కొండలో దక్షిణాది రాష్ట్రాల బహుజన నాయకులు మరియు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో బౌద్ధ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి నూతన బుద్ధుని విగ్రహాన్ని పునప్రతిష్టిస్తారని ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ తో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి బహుజన నాయకులు మరియు బౌద్ధ బిక్షువులు హాజరవుతున్నారని కావున బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, కుల సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యల హాజరై జయప్రదం చేయవలసిందిగా పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి గురవయ్య,గుండ్లూరి రవీంద్ర, వంగిమళ్ళ గురునాథ,సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగుల అందరికీ పింఛన్లు ఇవ్వాలి

- **అంగవైకల్యం 50% ఉన్నవారికి పింఛన్లు ఇవ్వాలి.**
- **పింఛన్లు రద్దు చేసిన వికలాంగుల అందరికీ పునర్ధరించాలి.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళిలిడిమాండ్.**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వికలాంగుల పెన్షన్ రద్దు చేసిన వారందరికీ పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 11 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) ఆధ్వర్యంలో రేణిగుంట అంబేద్కర్ విగ్రహం నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని పునరుద్ధరణ పేరుతో వికలాంగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ హాస్పిటల్ లో సదరం సర్టిఫికెట్ లో పర్సంటేజ్ తగ్గిస్తూ, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికి పింఛన్లు నిలిపివేస్తున్నారని వాపోయారు. వికలాంగుల ప్రతిరోజు వందలాదిమంది సచివాలయాలు, కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. తిరుపతి నగరంలోని వందలాదిమంది వికలాంగులకు పింఛన్లు రద్దు చేశారని, వికలాంగులకు అన్ని అర్హతలు ఉన్న సచివాలయంలో అప్లై చేస్తుంటే అనర్హులుగా గుర్తిస్తున్నారని అన్నారు. పింఛన్లు రద్దు చేసిన వికలాం గులు ఇంటికెళ్లి సచివాలయ సిబ్బంది విచారణ జరిపి వారు అర్హుల కాదా నిజ నిర్ధారణ చేసి వారికందరికీ పింఛన్లు ఇవ్వాలని కోరారు. కొంతమంది వికలాంగులకు పర్సంటేజ్ తక్కువ ఉందని, కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని అనేక నిబంధనలతో వికలాంగులను హింసిస్తూ పింఛన్లు కట్ చేస్తున్నారని అన్నారు. తక్షణమే అర్హులైన వికలాంగులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులు ఫ్రీ అని రాష్ట్రంలో ఎక్కడైనా ఎక్కొచ్చు దిగొచ్చు అని ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో నిర్వహించారని ఇప్పుడు మహిళలు బస్సు ఎక్కితే ఈ బస్సు ఫ్రీ కాదు వేరే బస్సు ఎక్కండి మహిళలని తీవ్రమైన టువంటి ఇబ్బందులు గురి చేస్తూ ఉన్నారు ఫ్రీ అన్న తర్వాత ఆర్టీసీ బస్సు ఏ బస్సు ఎక్కిన ఫ్రీగా మహిళలకు వర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసి రాజన్ ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి కార్తీక్ మురళి భాష సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం

**డిఇ మధుసూదన్ ఆదేశాలు**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** వినాయక చవితి సందర్భంగా కోరుట్ల పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. మూడు రోజుల్లో ప్రమాదకరంగా వేళాడే వైర్లు, కేబుల్స్ తొలగించాల్సిందేనని విద్యుత్ డిఇ మధుసూదన్ ఆదేశాలు జారీ చేశారు. భట్టి విక్రమార్క ఆదేశాల్లో భాగంగానేనా.? రాబోయే వినాయక చవితి ఉత్సవాల దృష్ట్యా పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు కోరుట్ల పట్టణంలో విస్తృత పర్యటన చేపట్టారు. ప్రధాన రహదారులు, గల్లీల్లో విద్యుత్ లైన్లు, స్తంభాల పరిస్థితిని పరిశీలించిన డివిజన్ అధికారి మధుసూదన్, మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులలో సమస్యలను గుర్తించారు. ఇదంతా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి. విక్రమార్క ఆదేశాల్లో భాగంగానేనా అని జనాలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% 'వినాయక చవితి సందర్భంగా పట్టణంలో ఎక్కడా విద్యుత్ అంతరాయం జరగకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి. విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా వేలాడుతున్న పాత వైర్లు, టీవీ, ఇంటర్నెట్ కేబుల్స్ వెంటనే తొలగించాల'ని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా రహదారులపై గాలిలో




వాలిపోయిన లైన్లు, ఎత్తైన భవనాల వద్ద గజిబిజిగా ఉన్న కేబుల్స్‌ను మూడు రోజుల్లోపు సరిచేయాలని ఆయన స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనోత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పూర్తి భద్రతా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. 'ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా, వినాయక ఉత్సవాలు నిరంతరాయంగా కొనసాగేందుకు విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాల'ని డిఇ మధుసూదన్ సూచించారు. స్థానిక ప్రజలు కూడా ఎక్కడైనా ప్రమాదకరమైన లైన్లు, కేబుల్స్ గమనిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
21 ఆగస్టు 2025


# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- **కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిపిన బాధితులు.**

**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) తిరుపతి :** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 19 లక్షల 47వేల 083 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన



ఎమ్మెల్యే. కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి భాధిత కుటుంబాలు ప్రత్యేక ధన్యవాదాలు తెల్షిరు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి వేదికగా అమరావతి ఛాంపియన్‌షిప్

- **ఈనెల 24, 25, 26వ తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు**
- **శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:** తిరుపతిలో ఈనెల 24, 25, 26వ తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి ఛాంపియన్‌షిప్-2025 పేరుతో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలకు తిరుపతి ఆతిధ్యమిస్తుందని తెలియజేశారు. జిల్లా స్థాయి, జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు చేరుకున్నారని వివరించారు. రాష్ట్రస్థాయిలో హాకీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో 2వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి, క్రీడాశాఖ ఉన్నతాధికారులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డేకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తారని, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సీఎం చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.



# మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

## షీ టీమ్స్ తో మరింత భరోసా

**నేటి సాక్షి %-% ధర్మపురి :** మహిళల భద్రత, రక్షణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థినులు, మహిళలు నిర్భయంగా జీవించేందుకు షీ టీమ్స్, భరోసా టీమ్స్, ఏహెచ్టీయు టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కొత్త చట్టాలు మహిళలకు రక్షణగా నిలుస్తున్న నేపథ్యంలో వాటిపై అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

### పాఠశాల విద్యార్థులకు అవగాహన

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్, షీ టీమ్, ఏహెచ్టీయు టీమ్, పోలీస్ కళాబృందం విద్యార్థినులకు భద్రతా చర్యలు, చట్టపరమైన సమాచారం అందజేశాయి.ఈ సందర్భంగా ధర్మపురి ఎస్ఐ-2 రవీందర్ మాట్లాడుతూ.. 'విద్యార్థులు, విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు. మహిళలు, బాలికల రక్షణ కోసం షీ టీమ్,6 టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాయి. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరిస్తారు. అదేవిధంగా



8712670783 నంబర్ ద్వారా వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు అందజేయవచ్చు'ని వివరించారు.

### ముఖ్యంగా సోషల్ మీడియా విషయంలో జాగ్రత్త

ఇంకా విద్యార్థినులు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు షేర్ చేసే సమయంలో ప్రైవసీ, భద్రతపై శ్రద్ధ వహించాలన్నారు. నూతన చట్టాలు మహిళలకు, పిల్లలకు అండగా, రక్షణగా నిలుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీమ్, భరోసా టీమ్, ఏహెచ్టీయు టీమ్, పోలీస్ కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

# బర్త్ డే గిఫ్ట్‌గా 'యూరియా బస్తా'.!!

- **యువ రైతుల వినూత్న నిరసన.!**
- **ఇది తెలంగాణాలో 'నయా ట్రెండ్'**

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** ప్రస్తుతం తెలంగాణలో 'నయా ట్రెండ్' సెట్టయ్యింది.! రైతుల సమస్యల పరిష్కారానికి వినూత్న పంథాలో నిరసనలు వ్యక్తం చేసే సంఘటనలు తరచూ జరుగుతుంటాయి. కానీ ఈసారి యువ రైతులు తీసుకున్న విధానం మాత్రం అందరినీ ఆకట్టుకుంది. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు, సమస్యపై అధికారుల దృష్టి సారింపజేయడానికి ఓ ప్రత్యేక పద్ధతి ఎంచుకున్నారు.'బర్త్ డే కేక్' స్థానంలో యూరియా బస్తా'ను గిఫ్ట్ గా ఇచ్చి శుభాకాంక్షల రూపంలో నిరసన వ్యక్తం చేస్తున్న వైనం చర్చానీయాంశమవుతోంది.!

### బర్త్ డే కేక్'కు బదులు బస్తా.!

జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన కొంతమంది యువరైతులు తమ మిత్రుడు ముక్కెర.మధు జన్మదిన వేడుకను వినూత్నంగా జరిపారు. సాధారణంగా కేక్ కట్ చేస్తారు కానీ, ఈసారి కేక్ స్థానంలో యూరియా బస్తాను బర్త్ డే గిఫ్ట్‌గా ఇచ్చారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా రైతులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు.ఈ వినూత్న ఒరవడి వేములవాడ మండలం శాత్రాజుపల్లిలో ఓ రైతు పుట్టినరోజు వేడుకల సందర్భంగా అతని మిత్రులు ఇదేవిధంగా 'యూరియా బస్తా'నిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే ట్రెండ్ ను తాండ్రియాల యువరైతులు ఫాలో అయ్యారు.

### యూరియా కొరతపై వ్యంగ్య నిరసన



యువరైతులు మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మా పంటలకు కేక్ కాదు, యూరియానే అసలైన గిఫ్ట్.! బస్తా దొరికితే పండగ చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ కొరత కొనసాగితే పంటలు నిలబడవ'ని వారు వాపోయారు.

### సోషల్ మీడియాలో వైరల్

యువరైతుల ఈ వినూత్న నిరసన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రైతాంగం ఎదుర్కొంటున్న అసలైన పరిస్థితిని సరదా వ్యంగ్య పంథాలో చూపించడంతో ఈ నిరసన చర్చనీయాంశంగా మారింది.మొత్తానికి,'బర్త్ డే గిఫ్ట్‌గా యూరియా బస్తా'ఇచ్చి యువరైతులు చేసిన ఈ నిరసన, ఒకవైపు వారి ఆవేదనను చాటి చెబుతుంటే, మరోవైపు అధికారులను సైతం ఆలోచింపజేస్తోంది.

# మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం ముచ్చింతలలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ అహింసే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపిన గొప్ప మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ 5 షెట్టర్లు ఎత్తివేత



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ కు బుధవారం భారీ వరద వచ్చింది.ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులో పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 5 షెట్టర్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ళ వాగుల ఉధృతి కూడా బాగా పెరిగింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 31.8 ఫీట్లకు చేరింది. దీంతో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టు షెట్టలను తెరిచిన విషయం తెలుసుకున్న పర్యాటకులు పెద్ద ఎత్తున కోయిల్ సాగర్ ను చూడడానికి తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి కనిపిస్తుంది.

# బాబురావుకి నివాళులర్పించిన మాజీ హెూంమంత్రి



**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** రాష్ట్ర మాజీ హెూం మంత్రి తానేటి వనిత మావయ్య తానేటి బాబురావు బుధవారం ఉదయం అనారోగ్యంతో పాలకొల్లు పట్టణంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనిత పాలకొల్లు వచ్చి బాబురావు భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆమెతో పాటు మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ పలువురు వైసీపీ నాయకులు నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

# ధన్వాడలో రోగులకు బ్రెడ్ల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 20 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం చిట్టెం పర్ణిక రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల, బ్రెడ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గున్ముకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, సురేష్ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 20 :** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలియజేశారు. కోస్గి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. బుధవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారినీ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారి చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు SI గా రెండు స్టార్ లను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ... పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. SI గా పదోన్నతి పొందిన ఆంజనేయులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2 గా బదిలీ చేయడం జరిగింది.


# తణుకు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి, తణుకు/భీమవరం, ఆగష్టు 20 :** కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేయాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బ్యాంకు సిబ్బందికి సూచించారు. ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు తణుకు శాఖను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ అంబికా ప్రసాద్, శ్రీధర్ స్వామీజీ, సీఈవో అచ్యుతరావు, బ్యాంకు సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్లో ఘనంగా శ్రీ చిట్టెం పర్ణిక రెడ్డి జయంతి వేడుకలు

### రోగులకు పండ్ల పంపిణీ...



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 20 :** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్ర గాంధీ చౌరస్తాలో పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకొని కేకు కటింగ్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి,గొల్ల కృష్ణయ్య, మరికల్ పట్టణ నాయకులు హరీష్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, బొంత మొగులయ్య, పెంట మీద రాఘవేంద్ర, టైసన్ రాఘవేంద్ర, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, కోటకొండ ఆంజనేయులు, రఘు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వాదశి జ్యోతిర్లింగ ఆలయాలకు భూమి పూజ



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్:** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం చుట్టూ ద్వాదశి జ్యోతిర్లింగ ఆలయ నిర్మాణానికి గిరి ప్రదక్షణకు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వారాల పరిసరం మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారాల పరశురాం నూకల తిరుపతి గుర్రం వాసు మాజీ సర్పంచ్ జక్కనపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# సామూహిక వరలక్ష్మి వ్రతాలు

### 600 మంది భక్తులు మాత్రమే సామూహిక వరలక్ష్మి వ్రతములో పాల్గొనే అవకాశం

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** భీమవరం పట్టణంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు, ఆరాధ్యదైవం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నందు.. ఈ సంవత్సరం ప్రత్యేకంగా శ్రావణ మాసం 5 శుక్రవారములు వచ్చిన సందర్భంగా భక్తుల కోరిక మేరకు 5వ శుక్రవారం కూడ సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించబడునని ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ వ్రతములు 600 మంది భక్తులకు మాత్రమే నిర్వహించబడు నని మరియు మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా అవకాశం కల్పించబడుచున్నందున.. ఈ వరలక్ష్మి వ్రతం చేసుకోదలచిన మహిళా భక్తులు శ్రీ అమ్మవారు సన్నిధిలో ఉదయం 7.00 గంటల ముందు హాజరుకావాలని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసినారు.

# డ్రోన్ టెక్నాలజీతో మహిళా సంఘాలకు కొత్త దారి

- జగిత్యాల 'లీడ్ బ్యాంక్' పరిచయం చేసిన 'నమో డ్రోన్ దీదీ'
- దరఖాస్తుల ఆహ్వానం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** మహిళల ఆర్థిక శక్తివంతతకు కొత్త మార్గం మహిళల ఆర్థిక శక్తివంతతను లక్ష్యంగా పెట్టుకుని, గ్రామీణ వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని వేగంగా విస్తరించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నమో డ్రోన్ దీదీ' పథకం జగిత్యాల జిల్లాలో వేగంగా గుర్తింపు పొందుతోంది. లీడ్ బ్యాంక్ కార్యాలయం సమన్వయంతో మహిళా స్వయం సహాయక సంఘాలు SHG ఇప్పుడు డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్లుగా ఎదగడానికి రుణ సదుపాయం, వడ్డీ సబ్సిడీ, సాంకేతిక మార్గదర్శకత వంటి కీలక మద్దతులు పొందే స్థితికి చేరుకున్నాయి. వ్యవసాయంలో మహిళల సాంకేతిక ప్రవేశం ఈ పథకం ద్వారా మహిళా స్వశక్తి సంఘాలు రైతుల పొలాల్లో ఎరువుల పిచికారీ, పురుగుమందుల స్ప్రే, పంటల ఆరోగ్య పర్యవేక్షణ, నీటి నిల్వల అంచనా వంటి సేవలను డ్రోన్ సాయంతో అందించగలవు. ఇదివరకు ఎక్కువ మంది కూలీలు, శ్రమ, సమయం అవసరమైన పనులు ఇప్పుడు యంత్రాల ద్వారా వేగంగా పూర్తవుతాయి. రైతులకు ఖర్చులు తగ్గుతాయి, పంట దిగుబడులు పెరుగుతాయి. అదే సమయంలో మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం వస్తుంది.

### ఆర్థిక సబ్సిడీ -రుణ సదుపాయాల ప్రత్యేకత

ప్రతి మహిళా సంఘానికి ప్రాజెక్టు వ్యయంపై 80 శాతం వరకు కేంద్ర ఆర్థిక సబ్సిడీ, గరిష్ఠంగా రూ. 8 లక్షలు వరకూ లభిస్తుంది. అవసరమైన మిగతా భాగానికి ఏఐఎఫ్ స్కీమ్ కింద రుణం మంజూరవుతుంది. రుణంపై సంవత్సరానికి 3 శాతం వడ్డీ సబ్సిడీ లభించడం వల్ల రుణభారం గణనీయంగా తగ్గుతుంది. దీంతో పరికరాల కొనుగోలు, నిర్వహణ, శిక్షణ మొదలైన అవసరాలు సులభంగా నెరవేరతాయి.

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు లాభాలు

ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరింపజేస్తుంది. డ్రోన్ ఆపరేషన్ బృందంలో పైలట్, టెక్నీషియన్, బుకింగ్స్ చూసే సభ్యులు, లెక్కలు చూసే సభ్యులుఇలా పలు పాత్రలు ఉండటంతో ఒక మహిళా సంఘంలోనే అనేక మంది మహిళలకు పనిఅవకాశాలు లభిస్తాయి. రైతులు పంట చక్రం ప్రకారం డ్రోన్ సేవలు నిరంతరంగా వినియోగిస్తారు. దీంతో మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.

### సులభమైన దరఖాస్తు విధానం

అర్హత కలిగిన మహిళా స్వయం సహాయక సంఘాలు తమ సమీప బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించి పథకం వివరాలు తెలుసుకోవాలి. ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపంలో వ్యయ అంచనా, సేవా ప్రణాళికలు సమర్పించాలి. అనంతరం బ్యాంక్ అధికారులు పరిశీలించి ఏఐఎఫ్ కింద రుణం మంజూరు చేస్తారు. కేంద్ర సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ ఆటోమేటిక్‌గా అమల్లోకి వస్తాయి.

### భద్రతా ప్రమాణాలు - రైతుల నమ్మకం

డ్రోన్ ఆపరేషన్ విషయంలో శిక్షణ పొందిన సభ్యులే సేవలు నిర్వహించాలి. పంటలపై స్ప్రే.. వాతావరణ పరిస్థితులు, పరికరాల రోజువారీ తనిఖీలు తప్పనిసరిగా పాటించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులతో అవగాహన సమావేశాలు నిర్వహించి బుకింగ్ విధానం, సేవ ఛార్జీలు, సేవ సమయాలు వివరించడం ద్వారా విశ్వాసం పెరుగుతుంది.

### జిల్లా లీడ్ బ్యాంక్ అభిప్రాయం

జగిత్యాల జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ.. 'నమో డ్రోన్ దీదీ' పథకం మహిళలకు సాంకేతిక రంగంలో అవకాశాలు తెరిచింది. రైతులకు ఆధునిక సేవలు చేరువ చేస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు ఇస్తోంద'ని తెలిపారు.

### మహిళలకు కొత్త స్వావలంబన

మొత్తానికి 'నమో డ్రోన్ దీదీ' పథకం మహిళలకు కేవలం రుణం కాకుండా, స్వంత సేవా సంస్థగా ఎదగడానికి ఒక సుస్థిర వేదిక. వ్యవసాయంలో ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచే డ్రోన్ టెక్నాలజీని గ్రామాల దాకా తీసుకెళ్తూ, మహిళల చేతుల్లో కొత్త ఆర్థిక స్వావలంబనను నెలకొల్పుతోంది.

# చదువుకు చేయూతను అందించాలి

- దేవరకద్ర ఎంఈఓ బలరాం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్రమ్మ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలని దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం , స్కూల్ కాంప్లెక్స్ జి హెచ్ యం కె. నాగేంద్రమ్మ లు పిలుపు నిచ్చారు. జూనియర్ రెడ్ జిల్లా సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు తోడ్పాటు అందించాలని కోరారు జూనియర్ రెడ్ క్రాస్, భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుడు లయన్ అశ్విని చంద్రశేఖర్ అందిస్తున్న సేవలను యం ఈ ఓ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం లు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం కల్పన, సి ఆర్ పి శారద, ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మెన గ్రామ గౌడ కులస్తుల భూమిపై దాడి



- ఈతవనం చుట్టూ వేసిన కంచె ధ్వంసం
- గీతాకార్మిక కులస్తుల ఆందోళన
- కథలాపూర్ పోలీసుల ఆశ్రయం

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామంలో గౌడ కులానికి ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో ఏర్పాటు చేసిన ఈత వనం చుట్టూ వేసిన కంచెను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి ధ్వంసం చేసిన ఘటన చోటుచేసుకుంది. గతంలోనూ ఇలాంటి సంఘటనలు పలుమార్లు జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసుల వద్ద అర్జీ సమర్పణ. సంఘటనపై గ్రామ గౌడన్నలు అందరూ కలిసి కథలాపూర్ ఎస్ఐకి, అలాగే మండల తహశీల్దార్ కి లిఖితపూర్వకంగా అర్జీ పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. మా వృత్తి పట్ల కక్షలు వద్దు : కులపెద్దల విజ్ఞపి 'మా కులవృత్తి పైనా మాపైనా కక్షలు పెట్టుకోకండి. ప్రభుత్వం కేటాయించిన భూమిని గౌరవించాల'ని గీతాకార్మిక సంఘం పెద్దలు విజ్ఞప్తి చేశారు. అధికారుల కఠిన చర్యలు కావాలి ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గౌడ యువజన యూత్ అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ..'మా సమాజిక సంఘానికి కేటాయించిన భూమిని రక్షించడం మా హక్కు. దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి'ని డిమాండ్ చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
21 ఆగస్టు 2025


# దేశ సమైక్యత సమగ్రత కోసం కృషిచేసిన మహనీయుడు

- **మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:** మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికవ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్య మైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశం లో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలి కమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగు పరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.



# నీటమునిగినా పంటలకు పరిహారం ఇవ్వాలి

- **అధిక వర్షాలకు నీటమునిగినా పంటలకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలి.**
- **సిపిఎం నాయకులు డిమాండ్.**



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ మండలం పరిధిలో నీ ఎర్రవల్లి, పులమద్ది,గేరిగేంటు పల్లి గ్రామాల్లో అధిక వర్షాలకు పాడైన పత్తి మొక్కలు వరీ కంది శామగడ్డ సోయా పసుపు కూరగాయల పంటలు వందలాది ఎకరాలు నీటమునిగాయి. ప్రభుత్వం వెంటనే నీటమునిగినా పంటలకు ఎకరాకు లక్ష చొప్పున పరిహారం చెల్లించాలి. సిపిఎం నాయకుల పర్యటన బృందం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం గ్రామాలలో సిపిఎం బృందం పంట పొలాలలో పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, మాట్లాడుతూ వికారాబాద్ మండల పరిధిలోని అనేక గ్రామాలలో అధిక వర్షాలు కురు-స్తున్నందున్న పత్తి, ముక్కలు, పసుపు సోయా వరీ, కూరగాయలు ఇతర పంటలు 1000ఎకరాల వరకు పంటలు నీట మునిగి నష్టం జరిగింది. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు తక్షణమే గ్రామాలలో పర్యటనలు చేసి, రైతుల నుంచి పాడైన పంటలకు అర్జీలు తీసుకొని తక్షణమే రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు లక్ష చొప్పున చెల్లించాలని అధిక వర్షాలకు తెగిపోయిన రోడ్లు వాగులు వంకలు కాలువలు మరమ్మతులు చేయాలని భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ సిపిఎం పార్టీగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మహిపాల్ సతీష్ నవీన్ , రైతులు నాయకులు రైతులు అనంతయ్య శివ శ్రీనివాస్ రాములు జైపాల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీకి సీనియర్ నాయకుల రాజీనామా



- **సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీకి సీనియర్ నాయకులు, రాజీనామా**

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 20 :** సిర్పూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కోఆర్డినేటర్ గోలెం వెంకటేశ్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు తోగరు ప్రశాంత్, కాగజ్‌నగర్ పట్టణ ఉపాధ్యక్షుడు లైసెట్టి రవికాంత్‌లతో సహా. కొంత.మంది కార్యకర్తలు బీజేపీకి రాజీనామా చేశారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆయన ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, సీనియర్ నాయకుల అభిప్రాయాలకు విలువ ఇవ్వడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని రాజీనామా చేసిన నాయకులు తెలిపారు.ఈ నాయకులు త్వరలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు (కేటీఆర్) సమక్షంలో భారీ స్థాయిలో కార్యకర్తలతో కలిసి పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సామాజిక కార్యక్రమాలు మరియు సిర్పూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరే నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ రాజీనామాలు సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీకి పెద్ద సవాలుగా మారనున్నాయి, అదే సమయంలో బీఆర్ఎస్‌కు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.

# హెూటల్ నిర్వహిస్తున్న మహిళపై దాడి



- **నూడుల్స్ లో నూనె తగ్గిందని హెూటల్ నిర్వహిస్తున్న మహిళపై దాడి.**
- **చంపేందుకు ప్రయత్నించిన 20మంది నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.**

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వికారాబాద్ జిల్లా ఎస్ పి కలిసిన బాధితులు,సిపిఎం నాయకులు, వికారాబాద్ జిల్లాలోనీ ధరూర్ మండల పరిధిలోని నాగారం గ్రామాల్లో ఈనెల 13న నూడుల్స్ తినడానికి వచ్చిన, యలల మండల పరిధిలోని రాస్నం గ్రామనికి చెందిన కొంతమంది తాగుబోతులు గంజాయి మద్యం మత్తులో నూనె ఉప్పు తక్కువయిందని అంటూ,నాగారం లో హెూటల్ యజమాని భారతమ్మ అనే మహిళ పై 20మంది గొడ్డలి కర్రలతో నూడుల్స్ చేసే గరిటెతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన దుండగులు, 3 తలకు 8నుండి 16కుట్లు పడ్డాయి. మహిళా 3తులల పుస్తెలతడు దొంగిలించారు. కూడా అనేక మందికి చాలా దెబ్బలు తగిలాయి. ఇంత జరిగిన నిందితులను అరెస్టు చెయ్యకుండా 8 రోజులుగా నిర్లక్షం చేస్తున్న సీఐ, పోలీసులు. నిందితులకు వత్తాసు పలుకుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని, నిందితు లను అరెస్టు చేయాలని బుధవారం జిల్లా పోలీసులు కార్యాలయం ముందు నిరసన ధర్నా చేసినము. మద్దతుగా గ్రామస్తులు రైతులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ కేవీపీస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, నాయకులు బాదితులు భరతమ్మా ఆంజిలయ్య, కషమ్మ, అమర్నాథ్ రెడ్డి , అంజిలమ్మ బోనయ్య నర్సింలు మహేష్, తదితరులు రావాలన్నారు. నిందితులను అరెస్టు చెయ్యనిచో రాష్ట్ర డీజీపీ నీ, మహిళ కమిషన్ ను కలుస్తామన్నారు.

# పేట ఎమ్మెల్యే కు ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 20 :** నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జయంతిని పురస్కరించుకొని బుధవారం మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి శాలువాలతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం పేట ఎమ్మెల్యే చిత్రపటాన్ని పుట్టినరోజు సందర్భంగా బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తో పాటు గొల్ల కృష్ణయ్య, వీరన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, కే సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, టైసన్ రాఘవేంద్ర, రవి గౌడు, చెన్నయ్య, పెంట మీద రాఘవేంద్ర, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, నారాయణ, ఇబ్రహీంపట్నం జనార్ధన్, రామకృష్ణారెడ్డి, రఘు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద ప్రమాదాలు జరుగకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

**జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో బుధవారం గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం ఏర్పాటు చేసారు. ముఖ్య అథితిగా వచ్చిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతు తమ శాఖ వినాయక మండపాల నిర్వహణ మరియు మండపానికి సంబంధించిన సమాచారం కొరకు http://policeportal.tspolice.gov.in అనే వెబ్సైట్ రూపొందించిందని తెలిపారు. ఈ యొక్క సైట్ సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క నిర్వహకులు ఇందులో నమోదు కావాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసులు అమలు చేసే నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు, ఏ ఎసై దేవేందర్ నాయక్ యువజన సంఘాల నాయకులు ,పోలీసు సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నాయకర్



**నేటి సాక్షి, మొగల్తూరు/భీమవరం, ఆగస్టు 20 :** పేదప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మొగల్తూరు గ్రామంలో సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పేద ప్రజలకు వైద్యఖర్చులు భారం కాకూడదని కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహకారాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16 గురువారం 21 ఆగస్టు 2025

# పోరు యాత్ర చేపట్టిన సిపిఎం పార్టీ

## ప్రజా సమస్యల అధ్యయన పోరు యాత్ర చేపట్టిన సిపిఎం పార్టీ

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 20:** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల భవనాలను పూర్తి చేసి గ్రామాలలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ అన్నారు. బుధవారం ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ,తక్కెళ్ళపాడు గ్రామంలో అసంపూర్ణంగా ఉన్నటువంటి మినీ పీహెచ్సీ క్లస్టర్ సెంటర్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనాలు పూర్తికాకుండా అసంపూర్ణనంగా ఉన్నవాటిని వెంటనే అధికారులు పరిశీలించి తక్షణమే భవనాలు పూర్తి చేసి ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తీసుకురావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల కమిటీ సభ్యులు చౌగాని వెంకన్న,గ్రామ శాఖ కార్యదర్శి గుండు నాగయ్య తదితరులు పాల్గొన్నారు



# క్రీడాకారులను అభినందించిన పేట డిఇఓ



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 20 :** ఎస్ ఎఫ్ అండర్ 15 ఇయర్స్ విభాగంలో జరిగిన 18,19 తేదీల్లో గురుకుల విద్యాపీట్ ఇబ్రహీంబాద్ రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో నారాయణపేట బాలికల జట్టు మూడో స్థానం సాధించడం జరిగింది క్రీడాకారులను గౌరవ డీఈవో గారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరసింహులు గారు కాబోయే ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి గారు కార్యాలయ సిబ్బంది ఉదయభాను మరియు ఫిజికల్ డైరెక్టర్స్ సాయినాథ్ రవికుమార్ నరసింహ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# 267 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశాం

కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన 267 మందికి టిడిఆర్ బాండ్లను పంపిణీ చేశామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన లబ్ధిదారులకు బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల ఏర్పాటులో స్థలాలు కోల్పోయిన వారికి పారదర్శకంగా బాండ్లు పంపిణీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని అన్నారు. ఇందులో అందరి దరఖాస్తులు పరిశీలించి ఆన్లైన్ చేశామని అన్నారు. పలు మార్లు టిడిఆర్ కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా సమావేశమై అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న వారిని గుర్తించామని అన్నారు. ఈ ప్రక్రియలో ఇప్పటి వరకు 267 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశామని అన్నారు. కాగా బుధవారం ఆన్లైన్ ద్వారా నిర్వహించిన కమిటీ సమావేశంతో పాటు అన్ని పత్రాలను పరిశీలించి ఎంపిక చేశామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇచ్చిన వెంటనే టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి ఖాన్, ఏసిపి లు మూర్తి, మధు, టిపిఓ వంశీ, ప్లానింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి

ఎస్ఐ నరేందర్ రెడ్డి



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలో ఆయా గ్రామాల్లో గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండప నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm లో వివరాలను నమోదు చేసుకోవాలని పోలీసు శాఖ తరుపున గన్నేరువరం ఎస్ ఐ నరేందర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వెబ్సైట్ నందు వినాయక మండప వివరాలు, వినాయక చవితి మొదలు, నిమజ్జన తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం, ప్రదేశం ఓనర్ వివరాలు, గణపతి విగ్రహ ఎత్తు, మండపం యొక్క ఎత్తు, నిమర్జనం ప్రదేశం, మండపము కు సంబంధించిన సమాచారం, గణపతి తీసుకువెళ్లే వాహన వివరాలు డ్రైవర్ మరియు యజమాని వివరాలు పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ప్రకటనలో సూచించారు.

# ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో కలెక్టర్



## ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో కలెక్టర్ నాగరాణి సమావేశం

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** గత సార్వత్రిక ఎన్నికలలో ఎక్కువ సమయం ఓటింగ్ కొనసాగిన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అవసరమైన చోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదన లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటర్ల జాబితా సవరణ, అదనపు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో కొన్ని పోలింగ్ స్టేషన్ల నందు ఎక్కువ సమయం పోలింగ్ ను నిర్వహించాల్సి వచ్చిందని, ఇటువంటి విషయాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పోలింగ్ ఎక్కువ సమయం జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఎక్కువ సమయం పట్టడానికి గల కారణాలను విశ్లేషించడంతోపాటు, అవసరమైనచోట అదనపు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో తప్పొప్పులకు తావు లేకుండా ఎప్పటికప్పుడు ఫారం - 6, 7, 8 క్లెయిమ్ లను పరిష్కరించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించుటతోపాటు, ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, టిడిపి ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, బిజెపి ప్రతినిధి కే.రవికుమార్, సిపిఎం ప్రతినిధులు జేవిఎన్ గోపాలన్, కె.గోపాలన్, జె.ఎస్.పి ప్రతినిధి జై శివ పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మక్తల్ టౌన్ లో రూ. 15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిలి గార్లకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు




**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 20 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా... ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,9,13,14,15 & 16 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా & మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి.. లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా... లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ... సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి గార్లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తాము పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ గడిపామని, తమకు డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని పదేళ్లపాటు ఆశ చూపించి, చివరకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికుడు, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు తమ అకౌంట్లలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు.ప్రతిపక్షాలు అనవసరంగా ఇందిరమ్మ ఇండ్లపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిల్లులు మంజూరు కావని, ఇండ్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని.. లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని... నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా తప్పకుండా మంజూరు చేస్తుందని, ఇందుకు నిదర్శనమే తొలి విడతలో లక్ష రూపాయలు జమ చేశామని అన్నారు. త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకున్న వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతమని, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని రుజువైందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, ఫయాజ్, బోయ వెంకటేష్, మహమ్మద్ సాలం ,మిస్కిన్ నాగరాజు, టీవీ9 వెంకటేష్ ,గుంతల్లి శివకుమార్, మెకానిక్ రాము ,ఆత్మూర్ వెంకట్ రెడ్డి శేఖర్ గౌడ్, కల్లూరి గోవర్ధన్, పాండు , ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఈవ్ టీజింగ్ సోషల్ మీడియాపై జరుగుతు న్నటువంటి సంఘటనలపై బుధవారం ఎస్పీ ఆదేశాల మేరకు షీటీం సీఐ కరుణాకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాం పురంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్లో, షీటీం ఏఎస్ ఐ నందిపాటి ప్రభాకర్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, షీటీం పని చేసే విధానం, స్త్రీలు మహిళలు విద్యార్థులు యువతులు ఇంటిలో మరియు బయట వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందుకోవాలి, ఎమర్జెన్సీలో 100 కాల్ ఎలా యూస్ చేయాలి, ఆన్లైన్ మోసం, గేమ్స్ పట్ల యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా, మంచి మార్గంలో నడు చుటకు మరియు,డ్రగ్స్ జోలికి వెళ్లకుండా మైనర్లు డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా, మొదలు అనేక అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ జి. రవీందర్ మరియు బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్, శ్రీ వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ సోమ గాని శ్రీనివాస్, ప్రిన్సిపల్ భవ్య, అధ్యాపక బృందం, వాజిద్, పద్మ, వాణి, వెంకటరమణ, సరస్వతి, వసంత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
21 ఆగస్టు 2025


# ఆశ్రమ పాఠశాలలో బసచేసిన మంత్రి.జూపల్లి



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 20 :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి.జూపల్లి కృష్ణారావు .మరియు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అంతకుముందు వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రభుత్వం అందజేస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతోందా అని ప్రశ్నించారు. విద్యార్థులను పలు విషయ పరిజ్ఞానానికి సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను పరిశీలించారు. వారితో ముఖాముఖిగా మాట్లాడారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా? వార్డెన్ల పర్యవేక్షణ ఎలా ఉంది? విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఎలాంటి సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై చర్చించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందేలా చూడటంతో పాటు వసతి గృహాల్లో సౌకర్యాలను మెరుగుపరిచి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో పేద విద్యార్థులే వసతి పొందుతున్నారని తెలిపారు. వీరందరికీ హాస్టళ్లలో నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే కల్పిస్తున్న వసతులను పరిశీలించేందుకు విద్యార్థులతో కలసి వసతిగృహంలో బస చేసినట్లు వివరించారు. కొందరు విద్యార్థులు బేసిక్ ప్రశ్నలకు సైతం సమాధానాలు చెప్పలేకపోయారన్నారు. మన విద్యా విధానం, బోధన పద్ధతులు మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే.ఆత్రం సక్కు .జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ మరియు నాయకులు పాల్గొన్నారు..

# మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

## ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో..కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం "ఉల్లాస్" ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త మరియు మండల విద్యాధికారి శ్రీ కస్నా నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి , మండల సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) సంతోష్, హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివో ఏ లు పాల్గొన్నారు. వయోజన విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. "ఉల్లాస్" కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ వివెల్ ఆనంద్ కుమార్, మరియు పి మహేష్, శిక్షణా సదస్సును నిర్వహించారు.




చివరగా పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోగా,విద్యా శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలపై కలెక్టర్ సమీక్ష



- **ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నిషేధం**
- **ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టం వినియోగించ రాదు.**
- **జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**
- **జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**

**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** వినాయక చవితిలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను నిషేదించాలని, ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాలు, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలలో మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను భక్తిశ్రద్ధలతో పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉందన్నారు. వేలల్లో విగ్రహాలు పూజింపబడతాయని, మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదని తెలిపారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లు తగినంతమంది ఉండేలా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారికి సూచించారు. కోలాటం, భజన వంటి సాంప్రదాయ కార్యక్రమాలను మాత్రమే పందిళ్ల వద్ద ఏర్పాటు చేయాలని, రికార్డింగ్ డాన్స్ లు, డీజేలు ఏర్పాటు చేయరాదన్నారు. ఆర్చిలు, పట్టణంలో పలు ప్రాంతాల్లో డెకరేషన్ లైటింగ్, అరటి తోరణాలు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఎటువంటి బాణాసంచ పెల్చరాదని ఆదేశించారు. ఆర్టీసీ వారు బస్ ట్రాఫిక్ రూట్ సమన్వయం పోలీస్ వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్ ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, కరెంట్ తీగలు వేలాడుతుంటే వాటిని సరిచేయాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ తదితర ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక చవితి పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. విగ్రహాల నిమర్జన ఎట్టి పరిస్థితుల్లో సాగునీటి కాలువలు, త్రాగునీటి చెరువులలో చేయరాదన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా వినాయక చవితి మహోత్సవం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా గతం కన్నా మెరుగ్గా వినాయక చవితి ఉత్సవాలు జరిగేల చూడాలని కోరారు. సింగిల్ విండో విధానంలో ఫైర్, విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదికలో కూర్చునెలా ఏర్పాటుకు పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా చూడాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండపాలలో భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాల్సి ఉంటుందని, ఇతర పాటలు ఉండరాదని కోరారు. ఎలాంటి గొడవలు పడకుండా అందరూ ప్రశాంతంగా వినాయక మహోత్సవాలు జరిగేలా అందరూ సహకరించాలని, త్రాగి గొడవలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనానికి నిర్దేశించిన ప్రదేశాలను మాత్రమే వినియోగించాలని, అక్కడ మాత్రమే పోలీస్ బందోబస్తు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో, డీఎస్పీలు ఆర్.జయసూర్య, డా.శ్రీ వేద, డి.విశ్వనాథ్, డిపిఓ ఎన్.రామ్ నాథ్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ వెంకటేశ్వరరావు, దేవాదాయ, ఎక్సైజ్ శాఖల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకివీడులో డీఎంహెచ్ వో తనిఖీలు



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** ఆకివీడులోని ఓ ప్రైవేట్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని డాక్టర్ గీతాబాయి బుధవారం తనిఖీ చేశారు. ఆసుపత్రి రికార్డులుతనిఖీలు చేశారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్ కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలను జారీ చేశారు. లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కాళీపట్నం గ్రామ కంఠం భూములు సర్వేపై సమీక్ష

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, భీమవరం, ఆగష్టు 20 :** మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామకంఠం భూములు సర్వేపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం నరసాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి, మొగల్తూరు మండల తాహాసిల్దార్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళీపట్నం గ్రామ ఎస్టేట్ భూముల కు సంబంధించి గ్రామ కంఠం పరిధిలో పాత రికార్డు ప్రకారం ఏ విధంగా ఉన్నది, ప్రస్తుత భూ పరిస్థితి ఏ విధంగా ఉన్నది సర్వే చేసి ఒక నివేదికను అందజేయాలని ఆదేశించారు. గ్రామ కంఠం భూమ-ుల్లో ప్రభుత్వ ఆస్తులను గుర్తించి వాటికి ప్రత్యేక సర్వే నెంబర్లు కేటాయించాల న్నారు. ముందుగా రెవెన్యూ గ్రామమైన కాళీపట్నం పరిధిలో ఉన్న జగన్నాధపురం, కోమటి తిప్ప, గ్రామాలలో సర్వే చేపట్టాలన్నారు. అవసరం మేరకు అదనంగా సర్వేయర్లను వినియోగించుకొని ఈ సర్వేను సత్వరమే పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో, తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో దాసి రాజు, తహసిల్దార్ రాజ్ కిషోర్, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్ సి హెచ్ రవికుమార్, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

# బ్లడ్ గ్రూప్ నిర్ధారణ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో బుధవారం బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లడ్ గ్రూప్ పరీక్షల నిర్ధారణ ముఖ్య అవసరాన్ని గురించి కళాశాల ఎన్.సి.సి. సీ.టి.ఓ. డా. గుమ్మడి నరేష్ మాట్లాడుతూ, ఎన్.సి.సి. విద్యార్థులు అనేక సేవా కార్యక్రమాల్లో మరియు జాతీయ కార్యక్రమాల్లోను పాల్గొంటారని, కాబట్టి రక్తం అవసరమైన వారికి దానం చేయడానికి, తమకే అవసరం పడినపుడు స్వీకరించడానికి, ప్రతి క్యాడెట్ తప్పనిసరిగా తమ రక్త పరీక్ష నిర్ధారణ చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారి సేవా గుణాన్ని కొనియాడారు. ఎన్.సి.సి. విద్యార్థులు సమాజంలో సేవా భావాన్ని కలిగి ఉన్నట్లయితే, ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడం సులభం అవుతుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు కళాశాలలో బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడానికి కృషిచేసిన కళాశాల ఉద్యోగి శేఖర్ రెడ్డి ని కళాశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ బి.ఎం. నాయుడు మాట్లాడుతూ, కళాశాలలోని విద్యార్థులకు ఏ అవసరంలోనైనా తమ సంస్థ స్వచ్ఛందంగా సేవ అందిస్తుందని, బస్ పాసులు లేని విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాన్ని కూడా అందిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కార్యదర్శి కూటాల రాంబాబు, ఎనిగండ్ల లింగయ్య, పందిరి వేణు మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

18 గురువారం 21 ఆగస్టు 2025

# నాలుగు దశాబ్దాల 'విప్లవ' జీవితానికి ముగింపు

## మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యురాలు బద్రి- డీసీఎం రామన్న లొంగుబాటు.?

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**ఇటీవల కాలంలో క్రమంగా సీనియర్ మావోయిస్టులు.. ప్రజాస్వామ్య బాట పడుతున్నారు. తెలంగాణ పోలీసుల 'పునరావాస పథకం'తో కొత్త జీవితం వైపు అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం కూసింత తడబడుతోంది. సుదీర్ఘ కాలంగా సాయుధ పోరాటం సాగించిన రాష్ట్ర కమిటీ సభ్యురాలు కాకరల సునీత ఏ బద్రి (మాజీ కేంద్ర కమిటీ నేత అమరుడు సుధాకర్ సహచరి), అలాగే డీసీఎం చెన్నూరి హరీష్ ఏ రామన్న తెలంగాణ ఇంటలిజెన్స్ పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు సమాచారం

### నాలుగు దశాబ్దాల విప్లవ జీవితం తర్వాత..

ప్రభుత్వ పునరావాస పథకాలు, సమాజంలో కలిసిపోవాలన్న కోరిక, వయసు, అనారోగ్య సమస్యలు ఇవన్నీ వారిని శాంతియుత మార్గం వైపు నడిపిస్తు న్నాయంటున్నారు. 'సాయుధ పోరాటం కంటే ప్రజాస్వామ్య పోరాటమే సుస్థిర పరిష్కారం' అన్న అవగాహనతో లొంగుబాటుకు ముందుకొచ్చారని పోలీసులు వెల్లడిస్తున్నారు. ఇదే సమయంలో, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో 'ఆపరేషన్ చెయుత' పథకం క్రింద ఈ ఏడాది ఘననీయంగా 306 మంది మావోయిస్టులు లొంగిపో యినట్లు అధికారులు తెలిపారు. లొంగుబాటు చేసిన వారికి తక్షణ ఉపశమనం కింద రూ.25,000 నగదు అందజేయగా, మిగతా సహాయక నిధులు ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాల ఆధారంగా జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఇంటలిజెన్స్, భద్రాద్రి పోలీసులు కలిసి ఈ పునరావాస కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

### ఆయుధం కాదు..అభివృద్ధే భవిష్యత్తు : ఐజి

రాష్ట్ర ఐజి.. బి. రోహిత్ రాజు మాట్లాడుతూ.. 'సుదీర్ఘకాలంగా అడవుల్లో తిరుగుతున్న మావోయిస్టులు ఇక ప్రజాస్వామ్యంలో కలిసిపోయి సాధారణ జీవితం గడపాలి. ఆయుధం కాదు, అభివృద్ధే భవిష్యత్తు..' అని పిలుపునిచ్చారు. ఇకపై కూడా తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టులకు రక్షణ, ఉపశమనం కల్పిస్తూ, సమాజంలో కలిసిపోయేందుకు పూర్తి సహకారం అందజేస్తుందని అధికారులు స్పష్టం చేశారు.



# పోలీసులపై పెరుగుతున్న దాడులు



## కోరుట్ల ఘటన చర్చనీయాంశం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** అర్ధరాత్రి విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై యువకుడు దాడి చేసిన ఘటన కోరుట్ల పట్టణంలో కలకలం రేపింది. న్యాయపరమైన శిక్షలు అనుభవించినా సరిదిద్దుకోకుండా మళ్లీ నేరాల బాట పట్టిన వ్యక్తి ఈసారి రక్షకులైన పోలీసులపైనే దాడి చేయడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

### అర్ధరాత్రి హల్చల్

మంగళవారం అర్ధరాత్రి డయల్ 100 డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ ఎస్. గంగాధర్, హోం గార్డు ఎం.ఏ. జహీద్‌లపై కోరుట్ల ఆర్బీ రోడ్‌కు చెందిన షేక్ యాసిన్ (25) దాడి చేశాడు. వెంటనే కానిస్టేబుల్ గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా స్థానిక ఎస్ఐ.చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం యాసిన్‌ను కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

### క్రిమినల్ హిస్టరీ బయటపడింది



షేక్ యాసిన్ గతంలోనే రెండు హత్యా కేసుల్లో నిందితుడిగా జైలు శిక్ష అనుభవించాడు. రెండు సార్లు జైలులో ఉన్నప్పటికీ నేరప్రవర్తన మానుకోకుండా తిరిగి అదే బాటలో నడవడం అతడి కఠినమైన క్రిమినల్ చరిత్రను ప్రతిబింబిస్తోంది. పెరుగుతున్న పోలీసులపై దాడులు ఇటీవలి కాలంలో తెలంగాణలో పలుచోట్ల పోలీసులు విధులు నిర్వర్తిస్తున్న సమయంలోనే దాడులకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. గంజాయి రవాణా, డ్రంక్ డ్రైవింగ్, అక్రమ మద్యం వ్యాపారం వంటి కేసుల్లో పోలీసులు తరచూ ప్రతిఘటనను ఎదుర్కొంటున్నారు. కోరుట్లలో జరిగిన ఈ ఘటన మరోసారి పోలీసుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### ప్రజలలోనూ ఆందోళన

సమాజానికి రక్షకులైన పోలీసులపైనే నేరస్తులు దాడి చేయడం పట్ల స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటువంటి నేరస్తులను కఠినంగా శిక్షించి ఉదాహరణ చూపాలని వారు కోరుతున్నారు.

### పోలీసుల కఠిన చర్యలు

కోరుట్ల పట్టణ శాంతిభద్రతలకు ముప్పు కలిగించే రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్టు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి వెల్లడించారు. విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడులు జరిగితే సహించబోమని, చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని హెచ్చరించారు.

# భూ నిర్వాసితులకు అండగా ఉంటాం

## పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి

**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 20 :** భూ నిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన దామరగిద్ద మండలం బాపన్ పల్లి లో 32 మంది రైతులకు చెందిన 6.28 ఎకరాల భూమికి సంబంధించిన రూ.95,68,032 లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూ నిర్వాసితులు నిరాశ చెంద వద్దని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు. ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుక



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా వారు చేసిన సేవలు కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టడంతో పాటు,స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు.మరియు ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారావు మాజీ సర్పంచులు ఈర్నాల రాజేశ్వర్ కసారపు అరవింద్ గౌడ్ పురంశెట్టి వెంకటేశం రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ కస్తూరి హరికిరన్ శివరాజం కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్ట ఎల్లయ్యా రామ్మోహన్ రెడ్డి రవి తుల్ల అజయ్ కస్తూరి నారాయణ గడప రవి లాగపతి రెడ్డి తాడురి సత్యనారాయణ దేవరకొండ శ్యామ్ సుందర్ చింతల సత్యం గురిజాల బుచ్చిరెడ్డి నల్ల రాంరెడ్డి సంగెం తిరుపతి బెక్కెం గంగాధర్ బాదినేని రాజయ్య చెవులమద్ది గంగాధర్ చిర్ర దిలీప్ సుదర్శన్ తూర్పతి అంజి భీమా మహేష్ చెవులమద్ది గంగమల్లు కట్కూరి రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు



**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట భూక్య రవి నాయక్ ఆగస్టు 20 :** రెడ్యానాయక్ అంటే ఒక పేరు కాదు ఒక చరిత్ర.. ఒక ఎమోషన్... డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత.పేద ప్రజల ఆశ జ్యోతి. బహుముఖ ప్రజ్ఞశాలి రాజకీయా దురందరుడు నియోజకవర్గాన్ని శాసించిన రారాజు..సర్పంచిగా మొదలై ఉమ్మడి రాష్ట్రంలోఎమ్మెల్యేగా మంత్రిగా కీలక బాధ్యతలు వహించి... పుట్టిన గడ్డకు వన్నెతెచ్చిన మహనీయుడు ప్రతి పల్లె, తండాకు రోడ్లను స్కూల్లను ఆరోగ్య కేంద్రాలను బ్రిడ్జిలను చెక్ డ్యామ్ లను నిర్మించిన మహా నాయకుడు రెడ్యానాయక్.నియోజకవర్గం లో ప్రతి వ్యక్తిని పేరు పెట్టి పిలువగలే ప్రజ్ఞుడు. వ్యక్తిగతంగా రాజకీయపరంగా మచ్చలేని నాయకుడు ఎందరికో తన వద్ద రాజకీయ ఓనమాలు నేర్పించి రాజకీయ జీవితాన్ని ఇచ్చిన భీషుముడు మీలాంటి వ్యక్తులు సమాజంలో ఉండాలి మాలాంటి వారికి ఆదర్శప్రాయం మీ ఆశీస్సులు మాకు ఉంటాయని మనసా వాచా నమ్ముతూమీరు వందేళ్లు ఆయు రారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ఆశిస్తూ మీకు మా ఉల్లేపల్లి గ్రామ పంచాయతీ ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పెద్దనాగారం స్టేజి అల్లిపురం రవీందర్ రెడ్డి వీరస్వామి అల్లిపురం జైపాల్ రెడ్డి లింగమల్లు మహేష్ శ్రీకాంత్ విక్రమ్ వెంకన్న మధు రఫీ ఉపేందర్ మహేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలుపుర్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో న్యూ మధురాపురి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకులు నవారు మల్లారెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, వినోద్ నాయక్, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు

# ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్

## మరికల్ గురుకుల పాఠశాల అకస్మికతనికి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 20 :**నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ రతంగు అగ్రవాల్ పరిశీలించారు. గురుకుల పాఠశాల ఎస్ఓపై నారాయణపేట జిల్లా కదిరపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులను వెంటనే చేపట్టాలని ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలు మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి




## పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 20 :** శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, శ్రీను, ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయని, ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయని, ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్, కోస్గి, ఊట్కూర్ లలో ఆర్డీఓ, డి.ఎస్.పి, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాలలో తహాసిల్దార్, ఎంపీడీవో, ఎస్ హెచ్ఓ లు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన శాంతి సమావేశం మాదిరిగానే మండల స్థాయిలో నిర్వహించి పండుగలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. ప్రధానంగా విద్యుత్ శాఖ కు సంబంధించిన సమస్యలే అధికంగా ఉన్నాయని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. పట్టణ ప్రాంతాలతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాలలో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు, ముళ్ళ పొదలను తొలగింప చేయాలని మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ కు ఆమె సూచించారు. అలాగే నిమజ్జన వేడుకలకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో నిమజ్జన ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాలలో జరిగే నిమజ్జన వేడుకలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చా అవకాశం ఉందని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటా మాదిరిగానే ఈ సారి కూడా రెండు పండగలను స్నేహభావంతో, సంప్రదాయంగా నిర్వహించి నారాయణపేట పేరును నిలపాలని ఆమె కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను జిల్లాలో నిషేధించడమైనదని,అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. రాబోయే గణేష్ ఉత్సవాలు, ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తుగా డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్, రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత స్థానిక ఎస్.ఐ. మున్సిపల్ సిబ్బంది, మంటపాల నిర్వాహకుల సమక్షంలో వాటిని తీసివేయాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న లోకల్ పోలీసులను సంప్రదించి జెండాలను కట్టుకోని, తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరి అని అన్నారు. గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొం దించిన పోలీసు పోర్టల్ https://policeportal.tspolice.gov.i నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కోసమేనని, ఆ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్ లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గరెండు పండగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు, బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో వి హెచ్ పి, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, గణేష్ మంటపాల నిర్వాహకులు మాట్లాడుతూ.. నిమజ్జన వేడుకలకు ముందే ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, ఉత్సవాల మార్గంలో పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ఈ సారి 15 ఫీట్ల ఎత్తు వరకు గణేష్ విగ్రహాలు ఉండే అవకాశం ఉందని కిందికి ఉన్న విద్యుత్ వైర్లను ఇంకా కొంచెం ఎత్తులో ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆటంకం కలగకుండా చూడాలని, జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద ఈ సారి విగ్రహాల నిమజ్జనానికి రెండు క్రేన్ లను అందుబాటులో ఉంచాలని, నారాయణ పేట, మక్తల్, కోస్గి పట్టణాలతో పాటు ఈ సారి ఊట్కూర్, మరికల్ మండల కేంద్రాలలోనూ చెరువుల క్రేన్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, తహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ, విహెచ్ పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేఖ రాంబాబు, కన్న శివ కుమార్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమ్ చందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, ఊట్కూరు భాస్కర్, రఘువీర్ యాదవ్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ వడ్ల శ్రావణ్, మక్తల్, మరికల్, ఉట్కూర్ మండలాల విహెచ్ పీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా చీఫ్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్లు అందజేత

- శంకర్‌పల్లిలో జడ్ పిహెచ్‌ఎస్ బాలికల, సిక్కుల మహిళలకు జిల్లా చీఫ్ శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్లు అందజేత



**నేటి సాక్షి రిపోర్టర్ (సుధాకర్ గౌడ్ ముదేలి )శంకర్‌పల్లి: ఆగస్టు 20:** ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మిషన్ సు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు, జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతిబీమ్ భరత్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో బుధవారం సునీతారావు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు, 14వ వార్డు సిక్కుల మహిళలకు జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ ఆధ్వర్యంలో నారి మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ ప్యాడ్లను అందజేశారు. అనంతరం విద్యార్థినులకు సునీతా రావు క్లాస్ రూమ్ లో సైన్స్ కు సంబంధించిన పాఠాలు బోధించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని బాలికల పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మిషన్స్ పంపిణీ చేస్తామని తెలిపారు.

### సునీతారావు మాట్లాడుతూ

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక ప్రకారం 15-24 ఏండ్ల మధ్య వయసున్న బాలికలు/ యువతుల్లో సుమారు 32 శాతం మంది రుతుక్రమం సమయంలో వస్త్రాలనే వినియోగిస్తున్నారు. వాటి అపరిశుభ్రత వల్ల గర్భాశయ, మూత్రకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని వైద్యనిపుణులు చెప్తున్నారు. కొన్నిసార్లు తీవ్ర రక్తస్రావం అయినప్పుడు లీకేజీ అయ్యి విద్యార్థినులు మనోవేదనకు గురవుతున్నారు. దీంతో రుతుక్రమ సమయంలో కొందరు విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించే ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. రుతుక్రమ సమయంలో పరిశుభ్రతతోపాటు వారు ఆరోగ్యంగా ఉండి చదువుపై ఎక్కువ శ్రద్ధ పెడతారని, హాజరు శాతం కూడా పెరిగేందుకు సహాయపడుతుందని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి సునీతారావు, శ్రీజ్యోతి బీమ్ భరత్ మధ్యాహ్న భోజనంలో పాల్గొని, విద్యార్థులతో కలిసి, కూర్చొని, స్వయంగా విద్యార్థులకు తినిపించి భోజనం చేశారు. 14వ వార్డు సిక్కుల కాలనీలో వారు పర్యటించి, రోడ్లను స్వయంగా పరిశీలించారు. వారి సమస్యలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను లేనివారికి త్వరలోనే అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ అరుంధతి నియోజకవర్గ, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## విహెచ్.పి.అఖిల భారత గో-సేవా సహ ప్రముఖ్ కేశవ్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** హిందూ సమాజంలోని పేదరికం, అనైక్యతను ఆసరాగా చేసుకుని మతమార్పిడులకు పాల్పడుతున్న విదేశీ శక్తుల పట్ల ప్రతి హిందువూ అప్రమత్తంగా ఉండాలని విశ్వహిందూ పరిషత్ అఖిలభారత గో సేవా సహ ప్రముఖ్ ఆకారపు కేశవ్ జీ పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల గీత గ్రంథాలయంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన సంస్కృతి, సాంప్రదాయాలతో నిండిన భారతదేశాన్ని వందల ఏళ్ల పాటు విదేశీయులు పాలించి, హిందూ ధర్మాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించారని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా మత మార్పిడుల రూపంలో దేశ అస్తిత్వాన్ని దెబ్బతీయాలని శక్తులు కుట్ర పన్నాయని ఆయన అన్నారు.

### రామ జన్మభూమి ఉద్యమం ప్రస్తావన

ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘ్ చాలక్ గురూజీ గోల్వాల్కర్ సూచనలతో విశ్వహిందూ పరిషత్ స్థాపించబడిందని, హిందూ ధర్మ పరిరక్షణ, మత మార్పిడుల నిరోధం, దేవాలయాల సంరక్షణ, గోగుల రక్షణ కోసం అనేక ఉద్యమాలను చేపట్టిందని తెలిపారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తం చేసి, నేడు అక్కడ భవ్య రామ మందిర నిర్మాణం పూర్తయిందని వివరించారు.

### హిందూ సమాజ బలోపేతం లక్ష్యం

గిరిజన తండాలు, దళిత బస్తీల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు, భజన మండలీల ద్వారా అంటరానితనాన్ని రూపుమాపి హిందూ సమాజాన్ని బలోపేతం చేయడంలో విశ్వహిందూ పరిషత్ కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం హిందూ ధర్మాన్ని నిర్మూలించాలనే శక్తులు కుతంత్రాలు పన్నుతున్నాయని, వాటిని అడ్డుకోవడం ప్రతి హిందువు కర్తవ్యమని కేశవ్ జీ పిలుపునిచ్చారు.

### లవ్ జిహాద్ పట్ల హెచ్చరిక

హిందూ బాలికలను 'లవ్ జిహాద్' పేరుతో మోసం చేస్తున్న వారి పట్ల సమాజం అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పద్మాకర్, పట్టణ అధ్యక్షులు అరుణ్, నాయకులు తుకారాం, సంతోష్, మహేందర్ లు అలాగే బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కలెక్టరేట్‌లో ప్రపంచ దోమల దినోత్సవం



**నేటి సాక్షి, భీమవరం, ఆగస్టు 20 :** భీమవరం కలెక్టరేట్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా వైద్య శాఖాధికారిణి డా. జి.గీతాబాయి మలేరియా, డెంగ్యూ, (ఎన్విబిడిసిపి) గోడ పత్రికలు ఆవిష్కరించారు. 'ఫ్రై డే-డ్రై డే' కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమములో డి ఐ ఒ డా.డి సుధాలక్ష్మి, డా.సి.హెచ్.ధన లక్ష్మి , ఆయా ఏఒ డా.భావన, ఎ.ఎం.ఓ. వై.నాగ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది మరియు జిల్లా మలేరియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి ముహూర్తాలు లేవు

## వేద పండితులు మణిశంకర్ శర్మ



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రం చెందిన వేద పండితులు ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 21 వరకు భాద్రపద మాసం (మూఢం మాసం) శూన్య మాసమని తెలిపారు పెళ్లి ముహూర్తాలు లేవు మళ్లీ సెప్టెంబర్ నెలలో 23 24 26 27 28 అక్టోబర్ నెలలో1 ,2, 3, 4,7, 810,11,12,22,29, 30, 31 నవంబర్ నెలలో ,1,2, 7,8,12,13,15,22, 23, 26, 27, 29 30, ఈ తేదీలలో మళ్లీ మంచి ముహూర్తాలు ఉన్నాయని వేద పండితులు మణిశంకర్ శర్మ తెలిపారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి.




**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ , కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధి లోని గణేష్ మండలి నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచనలు అందించారు. ఉత్సవాల సమయంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శబ్ద కాలుష్యం నియంత్రణ, రాత్రి వేళల్లో శబ్ద పరికరాల వాడకం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అలాగే ప్రజలు, గణేష్ మండలి నిర్వాహకులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ పండుగను విజయవంతంగా జరపాలని, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణపతి ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు పోలీస్ లు అందించే సూచనలు పాటిస్తూ సహరించాలన్నారు. మతసామరస్యంను చాటుతూ వేడుకలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక ప్రతిష్టకు అనుమతులు తప్పనిసరి

## కార్వేటినగరం సిఐ హనుమంతప్ప హెచ్చరిక



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) కార్వేటినగరం :** ఈ నెల 27 వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని వీధుల్లో వినాయక ప్రతిమ ఏర్పాటుకు పోలీసు శాఖ నుండి అనుమతులు తప్పనిసరి అని కార్వేటి నగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్. హనుమంతప్ప తెలిపారు. బుధవారం ఉదయం సీఐ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక ప్రతిమ ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీస్ శాఖ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని ఆయన వివరించారు. అలాగే వినాయక మండపాల వద్ద డిజె మ్యూజిక్ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని, ఎవరు డీజే మ్యూజిక్ ను పెట్టేందుకు అనుమతి లేదని వివరించారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు పొంది, డీజే మ్యూజిక్ లేకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని సిఐ హనుమంతప్ప తెలిపారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# 'పశువుల జాతర-2025' కోసం జోరుగా ఏర్పాట్లు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో 'పశువుల జాతర%-%2025'కు పంచాయతీ రాజ్..గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సన్నాహకాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు, పశువులు తరలివచ్చే నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది.భూసమీకరణ పూర్తిచేసిన అధికారులు 'పశువుల జాతర%-%2025'లో జరిగే పశువుల ప్రదర్శన, మార్కెట్, మేళా కోసం జగిత్యాల జిల్లాలోని 20 మండలాల పరిధిలో 385 గ్రామాల్లో భూసమీకరణ ప్రక్రియ పూర్తయింది. మొత్తం రూ.39.11 కోట్ల విలువైన 3,591 ఎకరాల భూమిని రైతుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు తెలిపారు.

### సమన్వయంతో వ్యవహరిస్తున్న శాఖలు

రెవెన్యూ, రైతు సంక్షేమం, అగ్రి ఇంజినీరింగ్, పశు సంవర్ధక, మౌలిక సదుపాయాల శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. పశువుల కొట్టం, రోపు షెడ్, గొర్రెల షెడ్, నీటి సదు-పాయాలు, పారిశుద్ధ్య చర్యలు, రవాణా ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా 'అలవిడి' కేంద్రం వద్ద పెద్ద ఎత్తున గోశాలల నిర్మాణం కూడా చేపడుతున్నారు.

### విద్యార్థులకూ అవగాహన కార్యక్రమాలు

జాతరలో పాల్గొనే పశువుల యజమానులు, రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పశువుల సంరక్షణ, వ్యాధి నియంత్రణ, ఆరోగ్యపరమైన సూచనలు, శిక్షణలు ఇవ్వడానికి పశుసంవర్ధక శాఖ వైద్య బృందాలు ముందుకు వచ్చాయి. పాఠశాల విద్యార్థులకు కూడా పశు సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణలో వేగవంతం

'పశువుల జాతర%-%2025' విజయవంతం కోసం జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఇంజినీర్లు ప్రతిరోజూ పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో భూసమీకరణ పనులు పూర్తి కాగా, మరికొన్ని చోట్ల తుది దశలో ఉన్నాయి.జగిత్యాల జిల్లా ప్రజల భాగస్వామ్యంతో 'పశువుల జాతర%-%2025'ను ఘనంగా నిర్వహిస్తామ'ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.

# పోలీస్ పోర్టల్ ద్వారా అనుమతి తీసుకోవాలి

**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి నేపథ్యంలో ఈ నెల 27 నుండి జరుపుకోనున్న నవరాత్రులకు పోలీస్ పోర్టల్ ద్వారా అనుమతి పొందాలని చెన్నూరు రూరల్ సిఐ బన్సీలాల్ ఒక ప్రకటన పేర్కొన్నారు.నిర్వాహకులకు సంబంధించిన పూర్తి సమాచారంతోపాటు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,విగ్రహం ఎత్తు,మండపం ఎత్తు,కమిటీ సభ్యులు వివరాలు ఎప్పటినుండి ఎప్పటి వరకు ఉత్సవాలు జరుపుకోన్నారానే విషయాలను తెలియపర్చాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉత్సవాలు జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న నిర్మాణం పనులను బుధవారం మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు రెండవ అంతస్తు స్లాబ్ పనులను ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు ముందుగా చంద్రగిరి పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు అనంతరం రెండవ అంతస్తు స్లాబ్ మోల్డింగ్ కు భూమి పూజ చేసి కాంక్రీట్ వేసి పనులు ప్రారంభించారు గత రెండు నెలల క్రితం సుమారు 3కోట్ల రూపాయలతో నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంబించిన విషయం విదితమే నూతన ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న పనులను పురోగతిని పరిశీలించిత్వరితగతన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలిపిన ఎమ్మెల్యే సూచించారు గోవిందధామంలో పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు పంచాయతీ పరిధిలోని అందరి సహకారం తీసుకొని పనులు వేగవంతం చేయాలని కమిటీ సభ్యులను కోరారు గతంలో గోవింద ధామం కు సుమారు 50 లక్షల వరకు డబ్బులు దాతలు ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కాంట్రాక్టర్, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

## ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**స్వర్గీయ మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత శంకర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ గారు 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతా విస్తరించే ప్రయత్నం చేస్తూ జవహర్ నవోదయా విద్యాలయాలను స్థాపించిన గొప్ప నాయకులు వారని అన్నారు. దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారు. అలాగే సూపర్ కంప్యూటర్స్ రూపకల్పనకు ప్రోత్సాహం అందించిన నాయకత్వం వారిదన్నారు. వారిని స్మరించు కుంటూ వారి బాటలో ప్రతిఒక్కరం నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- చిన్నచింతకుంటలో టిఎల్ఎం మేళ

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధు-సూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్స్ లో బుధవారం ప్రభుత్వ పాఠశాలలు & ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళ లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ ను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారని, అంతేకాక అడిగిందే తడవుగా పల్లమరి వద్ద ఐటిఐ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కాలేజ్ ను మంజూరు చేశారని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి డిగ్రీ కాలేజీ తీసుకోవచ్చామన్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రానికి జూనియర్ కాలేజ్ ను తీసుకు వచ్చామని, గత పదేళ్ళలో బిఆర్ఎస్ చేయలేనిది 18 నెలల కాలంలో చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యాకర్తలు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని జయంతి వేడుకలు

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు . అర్ధ. సుధాకర్ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్:** పేద ప్రజల పెన్నిధి నిరుపేదల ఆపద్బాంధవుడు భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మే-రకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్మరించుకోవడం జరిగింది.ఐటీ రంగాన్ని అగ్ర పదంలో నిలిపిన నాయకుడని, పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆపద్బాంధవుడని దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా యోధుడని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు... ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వి సత్యనారాయణ , చిగుర్ల పల్లి రమేష్,డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎన్. కిషన్ నాయక్, సీనియర్ నాయకులు మల్లేష్, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



- వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ మర్రి శివకుమార్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి,పిట్టలవానిపాలెం,(షేక్ నయ-ంముల్లా) :** వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అని ఎస్ ఐ మర్రి శివకుమార్ అన్నారు.బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టువారి పాలెం గ్రామంలో జిల్లా ఎస్పీ తుషార్ డిడి ఆదేశాల మేరకు ఎస్ ఐ శివకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వినాయక చవితి రోజున విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ అనుమతి తీసుకోవాలని ,అదేవిధం గా విగ్రహం ఏర్పాటు చేసిన వారు కమిటీ గా ఏర్పడి పోలిస్టేషన్ నందు బైండవర్ చేయించాలని , విగ్రహాల వద్ద డీజే , బాణసంచా పేల్చడం వంటివి అనుమతి లేవని ఎస్ ఐ శివకుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ తగాదాలకు,అవాంఛనీయ కార్యక్రమాలకు తావు లేకుండా ఎంతో సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు.నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి పట్ల కఠినం గా వ్యవహరిస్తామని అన్నారు కార్యక్రమం లో ఎస్ ఐ శివకుమార్, స్టేషన్ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.